ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం


వార్త

గురువారం 13, నవంబర్ 2025 16 పేజీలు






## సైనిక్ స్కూల్ ఏర్పాటు అర్హత పరిశీలించిన కలెక్టర్



# చిరాకుపడుతున్న.. చిన్న బాస్

**సింగరేణిలో పెద్దబాస్, చిన్నబాస్ మధ్య కొరవడిన సఖ్యత**

**కార్మికుల సమస్యలు పట్టించుకోని వైనం**

**ఆధిపత్య పోరుతో ఇబ్బందులు పడుతున్న కార్మికులు**

**కొత్తగూడెం, ప్రభాతవార్త :** 130 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన సిరుల తల్లి సింగరేణి సంస్థలు ఇప్పుడు కొత్త సంప్రదాయం తెరపైకి వస్తోంది ఎన్ని సంవత్సరాల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉన్నతాధికారుల మధ్య ఎలాంటి పొరపత్యాలు లేకుండా అందరూ ఐకమత్యంతో విధులు నిర్వహించి... సంస్థ ప్రగతికి పాటుపడేవారు ఈ మధ్య చిన్నబాస్ ఎందుకో చిరాకు పడుతున్నట్లు తెలుస్తోంది. పెద్దబాస్ కాడర్ తన కంటే తక్కువగా ఉండడం, తనకు అర్హత ఎక్కువ ఉన్నా కానీ పెద్దబాస్ కింద పని చేయడం, అదేవిధంగా కంపెనీలో కీలకమైన బాధ్యతలను వేరే అధికారికి ఇవ్వడంతో చిన్నబాస్ మనసు చిన్న పుచ్చుకున్నట్లు అవగతం అవుతుంది . సింగరేణిలో పెద్దబాస్, చిన్నబాస్ కి మధ్య సఖ్యత లేకపోవడంతో కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు.

ఉన్నతాధికారుల మధ్య విభేదాలు ఉండడంతో ఎవరికి తోచినట్లు వారు చేస్తున్నారని, ఆధిపత్య పోరుతో కార్మికుల సమస్యలు పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని తెలుస్తోంది. దీనికి తోడు పెద్ద బాస్ కొన్ని ఫైళ్ళపై సంతకాలు చేసి చిన్నబాస్కు ఇస్తే సదరు చిన్న బాస్ వాటిని పట్టించుకోవడంలేదని దీంతో ఇద్దరి మధ్య దూరం ఏర్పడి కమ్యూనికేషన్ గ్యాప్ కారణంగా సంస్థ పురోగతిపై ప్రభావం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు కార్మికులు

2వ పేజీలో...



# పంజా విసురుతున్న.. చలి

2వ పేజీలో...

**తగ్గిన పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు**

**తగ్గిన విద్యుత్ వినియోగం**

**మూలనపడ్డ కూలర్లు, ఏసీలు**

**షట్టర్లు, మంకీ క్యాపులకు పెరిగిన గిరాకీ**

**అధిక వర్షాలతో పెరిగిన చలి**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,ప్రభాతవార్త**

ఈ సంవత్సరం రాష్ట్రంలో అధిక వర్షపాతం నమోదయింది. అక్టోబర్ మాసంలో భారీ వర్షాలు కురిసాయి. నవంబర్ మొదటి వారంలో కూడా వర్షాలు కురవడంతో అధిక వర్షపాతం నమోదు అయ్యింది. దీంతో చలి తీవ్రత గత నాలుగు రోజులుగా పెరగడంతో జనం బెంబేలెత్తుతున్నారు. చలి పంజా విసురుతుంది. పగలు, రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు తగ్గాయి. పగటిపూట రెండు డిగ్రీల సెల్సియస్, రాత్రి వేళల్లో మూడు డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత అధికమైంది. ఉదయం,

## సింగరేణి సత్తుపల్లి ఏరియా లక్ష్యం..

# 14.44 మిలియన్ టన్నులు

**86. 44 లక్షల టన్నుల చేరిన బొగ్గు ఉత్పత్తి**

**ప్రభాత వార్తతో సింగరేణి జిఎం. శ్రీనివాస్**



**సత్తుపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త**

సింగరేణి సత్తుపల్లి ఏరియా కు బొగ్గు ఉత్పత్తి సంస్థ నిర్దేశించిన లక్ష్యం 14.44 మిలియన్ టన్నుల ఉత్పత్తిగాను ఇప్పటివరకు 86.44 లక్షల టన్నుల ఉత్పత్తి చేయటం జరిగిందని సత్తుపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ తెలిపారు. సింగరేణిసత్తుపల్లి ఏరియాగా ఏర్పడిన తర్వాత తొలిసారిగా జనరల్ మేనేజర్ గా విధుల్లో జాయిన్ అయినా చింతల శ్రీనివాసును సత్తుపల్లి లోని తన కార్యాలయంలో బుధవారం కలిసిన ప్రభాతవార్తతో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు. ఏప్రిల్ ఒకటి నుంచి మార్చి 31 వరకు సత్తుపల్లి ఏరియాలోని జేవిఆర్ ఓసీ కిష్టారం ఓసీలకు నిర్దేశించిన సింగరేణి లక్ష ్యం 14.44 మిలియన్ల టన్నుల బొగ్గు ఉత్పత్తిగాను ఇప్పటివరకు ఏరియాకు 86.44 లక్షల టన్నులు ఉత్పత్తి సాధించి

2వ పేజీలో...

## చిరాకు పడుతున్న చిన్న బాస్..

**(మొదటి పేజీ తరువాయి..)**

చర్చించుకుంటున్నారు. అయితే సింగరేణిలో చిన్న బాస్, పెద్ద బాస్ ఆధ్వర్యంలో ఉద్యోగ నియమకాలు జరగాలి. అయితే ఈ ఇద్దరి మధ్య సరైన సఖ్యత లేని కారణంగా ఇటీవల సింగరేణి సెక్యూరిటీ విభాగంలో నిబంధనలకు అతీతంగా నియామకాలు చేపడుతున్న అధికారులపై చర్యలు తీసుకోకపోవడం తో అసలు విషయం బట్టబైలైనట్లు తెలుస్తోంది.

పెద్దబాస్, చిన్నబాస్ కనుసనల్లోనే ఉద్యోగ నియామకాలు సాగుతున్నాయా అనే అనుమానాలు కార్మికుల్లో వ్యక్తం అవుతుంది. సింగరేణి సెక్యూరిటీ విభాగంలో నిబంధనలకు అతీతంగా నియామకాలు చేపడుతున్న అధికారులపై చర్యలు తీసుకోకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని కార్మిక లోకంలో తీవ్ర చర్చ జరుగుతుంది. వివిధ సందర్భాల్లో కార్మికులపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు హుటాహుటిన స్పందించి 24 గంటల లోపే కార్మికులను ఇతర ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ చేస్తుండగా, బహిరంగంగా ఉద్యోగ నియామకాలు చేపడుతున్న అధికారులపై చర్యలు తీసుకోకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. చిన్న ఉద్యోగస్తులపై ఆగమేగలపై చర్యలకు ఉపక్రమిస్తున్న చిన్న బాస్, పెద్ద బాస్ ఈ సెక్యూరిటీ నియామకాలపై చర్యలు తీసుకోపోవటం వెనుక వారి హస్తముందని కార్మికులు నమ్మవలసిన దుస్థితి ఏర్పడింది. అసలు కుల వివక్షాన, లేదా అర్హతలే వీరికి అడ్డుగా ఉన్నాయా అంటూ పలువురు చర్చించుకుంటున్నారు. ఇకనైనా చిన్న బాస్ ,పెద్ద బాస్ వ్యక్తిగత విషయాలు పక్కన పెట్టి సంస్థ మనుగడ ను కాపాడాలని కార్మికులు వేడుకుంటున్నారు.

## పంజా విసురుతున్న చలి

**(మొదటి పేజీ తరువాయి..)**

రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలు సైతం చలికి నడపలేని పరిస్థితి నెలకొంది. షట్టర్లు, మంకీ క్యాప్ లు వేసుకొని వాహనాలను నడపాల్సి వస్తుంది. అయినప్పటికీ చలి తీవ్రతను తట్టుకోలేకపోతున్నారు. చెరువులు, బావులు, కుంటలు నీటితో నిండి జలకలను సంతరించుకున్నాయి. భూగర్భ నీటిమట్టం కూడా పెరిగింది. దీంతో చలి అధికమైంది. మరో మూడు నాలుగు రోజులు చలి తీవ్రత ఇదేవిధంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. నైరుతి రుతుపవనాలు పూర్తిగా ఉపసంహరణ కావడంతో వాతావరణంలో నెలకొనే మార్పులు శీతాకాలానికి సూచికగా కనిపిస్తున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకు సాధారణం కంటే రెండు డిగ్రీల సెల్సియస్ తక్కువగా నమోదు అవుతుంది. కాగా కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ కంటే నాలుగు డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గుతున్నాయి. ఉష్ణోగ్రతలు తగ్గడాన్ని చూస్తే రోజులు గడుస్తున్నా కొద్దీ మరింత ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరగనుంది. చలిని తట్టుకునేందుకు షట్టర్లు, మంకీ క్యాప్ లను కొనుగోలు చేసుకుంటున్నారు. దీంతో వాటికి గిరాకీ పెరిగింది. వృద్ధులు చలిని తట్టుకు నేందుకు మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పూరి గుడిసెల్లో, రేకుల గృహాలలో, పెంకు గృహాలలో నివసిస్తున్న వారు చలిని తట్టుకోలేకపోతున్నారు. తప్పని పరిస్థితుల్లో వేకువ జామున చలి మంటలను కాపుకుంటున్నారు. ఏసీలు, కూలర్లను పెట్టారు. రాత్రి వేళల్లో ఫ్యాన్లు కూడా అంతగా ఉపయోగించటం లేదు. దీంతో విద్యుత్ వినియోగం తగ్గింది. విద్యుత్ బిల్లులు కూడా తక్కువగా వచ్చే అవకాశం ఉంది. 200 యూనిట్లు లోపు విద్యుత్తు వచ్చే గృహ వినియోగదారులకు చలి తీవ్రతతో మరింత బిల్లులు తగ్గను న్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది. ఉదయం 9 గంటల తరవాతే ఎండ తీవ్రత పెరుగుతుంది. సాయంత్రం ఐదున్నర గంటలు అవగానే వాతావరణం చల్లబడి చలి మొదలవుతుంది. ఉదయం వేళల్లో మంచు కూడా పడుతుంది. మంచు ప్రభావంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అంతేకాకుండా వరి కోతలు పోయడానికి, కుప్పలు కొట్టడానికి ఇబ్బందిగానే మారింది. ఉదయం 6 తర్వాత తెల్లవారుతుంది. రాత్రి సమయం ఎక్కువగా ఉండి పగటి సమయం తక్కువగా ఉంటుంది. ఈ సంవత్సరం నవంబర్ లోనే చలి తీవ్రత పెరగడంతో డిసెంబర్, జనవరి మాసాల్లో మరింత పెరగనుంది.

ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు సాయంత్రం 6 అవగానే ఇంటికి చేరుకుంటున్నారు. ఉదయం 9 తర్వాతే ప్రయాణిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో రాత్రి 9 అవ్వగానే వీధులన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి.

గృహాలకు పరిమితమవుతున్నారు. పట్టణ ప్రాంతాలలో కొంత మేరకు రాత్రి 9 గంటల తర్వాత రద్దీ ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం చలి తీవ్రత కారణంగా అందుకు భిన్నంగా ఉంది. జ్యూస్ సెంటర్లో మూసివేశారు. శీతల పానీయాలను సేవించే వారి సంఖ్య తగ్గింది. చల్లని నీరు తాగేందుకు ఎవరు ఆసక్తి చూపటం లేదు. ఒక్కసారిగా చలి పెరగడంతో పరిస్థితులన్నీ తారుమారయ్యాయి. ఏది ఏమైనాప్పటికీ ఈ శీతాకాలంలో చలి ప్రజలను అతలాకుతలం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## సింగరేణి సత్తుపల్లి ఏరియా లక్ష్యం 14.44 మిలియన్ టన్నులు

**(మొదటి పేజీ తరువాయి..)**

60 శాతం లక్ష్యం చేరుకున్నామని ఆయన అన్నారు. జెవిఆర్, కిష్టారం ఓపెన్ కాస్ట్ లలో 296 లక్షల క్యూబెక్కుమీటర్ల ఓవర్ బర్డ్ నిగాను, ఇప్పటివరకు 328 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ లక్ష్యాన్ని అధికమించి 111!! ఓబి సాధించామని జిఎం శ్రీనివాస్ అన్నారు. సింగరేణిసంస్థ నిర్దేశించిన 14.44 మిలియన్ల టన్నుల బొగ్గు లక్ష్యం సంస్థ నిర్దేశించిన సమయానికి అధికారులు ,కార్మికులు, సహాయ సహకారాలతో అధికమిస్తామని జిఎం శ్రీనివాస్ చెప్పారు.

**త్వరలో జిఎం కార్యాలయం ప్రారంభిస్తాం...**

సింగరేణి సత్తుపల్లి ఏరియాగా నూతనంగా ఏర్పాటైన ఈ ప్రాంతానికి జనరల్ మేనేజర్ కార్యాలయం నిర్మాణా లుపూర్తి చేసుకొని సిద్ధంగా ఉందని, త్వరలోనే ఈ కార్యాలయాన్ని సింగరేణి సిఎండి బలరాం నాయక్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, బొగ్గు గనుల శాఖ మంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని జిఎం తెలిపారు. అదేవిధంగా కిష్టారం గ్రామ సమీపంలో జనరల్ మేనేజర్ , జేవిఆర్, కిష్టారం, ప్రాజెక్ట్ అధికారుల కు నిర్మించిన నివాస గృహాలను, వివిధ శాఖల అధికారుల నివాస గృహాలను జిఎం కార్యాలయం తో పాటు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు జియం శ్రీనివాస్ తెలిపారు. జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రారంభోత్సవం చేసి పూర్తిస్థాయిలో వినియోగంలోకి వస్తే ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వివిధ కార్మిక సంఘాలు, కార్మికులుకు, ఉద్యోగులకు, ఈ ప్రాంత ప్రజానీకానికి జిఎం కార్యాలయం ద్వారా ఎన్నో పనులు సకాలంలో చేసుకోటానికి వీలు పడుతుంది. అదేవిధంగాఈ ప్రాంతంలోని ప్రత్యక్షంగా పరోక్షంగా దాదాపు 500 మందికి పైగా నిరుద్యోగులైన యువకులకుఉపాధి అవకాశాలు కలిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులు అన్నిటిలో కెల్లా అత్యధిక ఆదాయాలు ప్రతి యాట సత్తుపల్లి ఏరియా బొగ్గు గల నుండి రూ2500 కోట్ల రూపాయలు అత్యధిక ఆదాయాలు సంస్థకు తెచ్చి పెడుతున్నాయి. తెలంగాణలోనే సింగరేణికి తలమానికంగా ఉన్న సత్తుపల్లి బొగ్గు గనులు భవిష్యత్తులో నే మరింత ప్రాచుర్యం పొందనున్నాయి.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వం ఆకాంక్ష

**-మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో మారుమూల ప్రాంతాల్లో కార్పోరేట్ స్థాయి విద్యా..**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-మహిళా సంఘాలకు వయాట్రీస్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో కుట్టుమిషన్ల పంపిణీ**



మహదేవపూర్, నవంబర్ 12, ప్రభాతవార్త

మారుమూల ప్రాంతాల్లో కార్పోరేట్ స్థాయి విద్యాభివృద్ధికి పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మహాదేవపూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డ్యుయల్ డెస్కులు, ఆదివాసీ గిరిజన భవనంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వయాట్రీస్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో కలెక్టర్ మాట్లాడుతూ..మారుమూల ప్రాంతాల్లోనూ కార్పొరేట్ స్థాయి విద్యా సౌకర్యాలను అందించేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులకు డ్యూయల్ డెస్కులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చాలా యాక్టివ్‌గా పనిచేస్తున్నారని అభినందించారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కాటారం డివిజన్ పరిధిలోని 26 పాఠశాలలకు మొదటి విడతలో 226, రెండో విడతలో 56 డ్యూయల్ డెస్క్ లు అందచేసినట్లు తెలిపారు. తదుపరి ఆదివాసీ గిరిజన భవనంలో మహిళా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళల ఆర్థిక పురోగతికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిర మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. కుట్టుమిషన్లు పొందిన మహిళలు కుట్టుటలో నైపుణ్యం నేర్చుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడి విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టిస్తుండగా, భవిష్యత్తులో బయట కూడా ఆర్డర్లు తీసుకునేంత స్థాయికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సంఘాలు ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలని సూచించారు. నాలుగు నెలల తర్వాత ఇంపాక్ట్ స్టడీ నిర్వహించి నివేదిక సమర్పించాలని డిఆర్డీఓ ను ఆదేశించారు. సీఎస్ఆర్ నిధులతో డ్యూయల్ డెస్కులు, కుట్టు మిషన్లు అందించి వయాట్రీస్ ప్రతినిధి హనీష్ ను అభినందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల కలెక్టర్ విజయలక్ష్మి ్మ, డీఈఓ రాజేందర్, డీఆర్డీఓ బాలకృష్ణ, ఎంపీడీవో రవీంద్రనాథ్, సిడిపిఓ ఆర్.రాధిక రెడ్డి, వయాట్రీస్ సంస్థ ప్రతినిధి హనీష్, సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ బన్సోడ రాణిబాయి-రామారావు, మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్, ఎంపీటీసీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కార్యశాల పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

నర్సంపేట, నవంబర్ 12, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట, ఎస్.కే.వి.టి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజమండ్రి సంయుక్తంగా ఈడీయూయూఎంఈఎన్‌టియు సరయు ఎడ్యుకేషనల్ ప్రో, వెంకట్స్ టైమ్ అనే సంస్థల సౌజన్యంతో ఇంటర్నేషనల్ ఇంటెన్సీస్ థీసిస్ రైటింగ్ వర్క్ షాప్ అనే అంశంపై ఈ నెల 16 నుండి 30 వరకు నిర్వహిస్తున్న 15 రోజుల అంతర్జాతీయ కార్యాశాలను ఆన్లైన్ విధానంలో కొనసాగించే పోస్టర్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఈ ప్రోగ్రామ్ చీఫ్ పాట్రన్ అయిన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ను కన్వీనర్ ఎంఎంకే రహీముద్దీన్‌లను జిల్లా కలెక్టర్ అభినందిస్తూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నతమైన విలువలతో కూడి ఉన్నాయని ఇలాంటి కార్యక్రమాలు పరిశోధన విద్యార్థులకు ఉపయోగకరంగాను విద్యావేత్తలు పరిశోధక పత్రాలను సమర్పించడంలో ఉపయోగకరంగా ఉంటాయని, ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకొని తమ యొక్క పరిశోధనలలో అగ్రగామిగా ఉండాలని ఆకాక్షిస్తున్నానుఅని తెలియజేశారు. మారుమూల ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇలాంటి ఉన్నతమైన అంతర్జాతీయ స్థాయిలో వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నందుకు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్, ఆంగ్ల విభాగపతి ఎంఎంకె రహీముద్దీన్ ను శుభాకాంక్షలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెనుబల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త :



మండల పరిధిలోని బయన్న గూడెం గ్రామంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు వివరాల్లోకి వెళితే బైనబయన్న గూడెం గ్రామంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు వివరాల్లోకి వెళితేబయ్యన్న గూడెం గ్రామానికి చెందిన ఉయ్యూరు చంద్ర శ్రీను గూడెం గ్రామానికి చెందిన ఉయ్యూరు చంద్ర శ్రీను వీ.ఎం.బంజర్ నుండి తమ ఇంటికి వస్తుండగా వెనకనుండి మరో ద్విచక్ర వాహనదారుడు వేగంగా వచ్చి చంద్ర శ్రీను విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టడంతో శ్రీను అక్కడికక్కడే స్పృహతప్పి రోడ్డుమీద పడిపోయాడు గాయాలపాలైన చంద్ర శ్రీనును 108 వాహనం ద్వారా పెనుబల్లి ఏరియా వైద్యశాలకు తరలించగా ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఖమ్మంలో వైద్యం తీసుకుంటున్న చంద్ర శ్రీను బుధవారం మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుబల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య ఒక కూతురు ఉన్నారు.

## పాలకీడు మండలం సస్యశ్యామలానికి కృషి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నేరేడుచర్ల (పాలకీడు) నవంబర్ 12 ప్రభాతవార్త

పాలకీడు మండలాన్ని సస్యశ్యామలం చేయడానికి కృషి చేస్తానని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు ఆయన బుధవారం సాయంత్రంపాలకవీడు మండలం, మూసి ఒడ్డు సింగారంలో 1.08 కోట్లతో మూసి ఒడ్డు సింగారం నుండి రోళ్ల వారి గూడెం వరకు బీటి రోడ్డు,యల్లాపురం లో 3.02 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి బెట్టే తండాలో 3.50 కోట్లతో బెట్టెతండ నుండి శూన్య పహాడ్ వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ పాలకీడు మండలం సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం పాటుపడతానని అన్నారు, గిరిజనులు ఎక్కువగా ఉండే పాలకీడు మండలంలో 400 కోట్లతో 10,000 ఎకరాలకు నీరు అందించే జవహర్ జానపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో పూర్తయి గిరిజన రైతులకు సాగునీరు అందజేసి మండలాన్ని సస్యశ్యామలం చేస్తానన్ని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వ్యవసాయ, గృహ అవసరాలకు ఎలాంటి అంతరాయము లేకుండా మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు నూతన సబ్ స్టేషన్ లు నిర్మించామని పేర్కొన్నారు కష్ట కాలంలో పాలకీడు మండలం నాకు అండగా ఉందని కృతజ్ఞతగా మీ ఉత్తమన్న ఈ ప్రాంత ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు నిరంతరం కృషి చేస్తాని అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్ పి కే నరసింహ, ఆర్డీఓ శ్రీనివాసులు,పీ ఆర్ ఈ ఈ వెంకటయ్య, టి జి ఎస్ పీ డిసియల్డిఈవెంకటకిష్టయ్య,తహసీల్దార్ కమలాకర్, జెడ్ పి టి సి మాలోత్ మోతిలాల్, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండనరసింహారావు, బైరెడ్డి జితేందర్ రెడ్డి, నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండువగా శతఘటాభిషేకములు

మేళ్ళచెర్వు నవంబర్ 12 ప్రభాత వా

స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ దుర్గాదేవి, శ్రీగణపతి ఆలయాలలో శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో బుధవారం కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా శతఘటాభిషేకములు మంగళ హారతులు, దీప ప్రార్థనలు గోమాతకు పూజలు, దైవ నామ స్మరణ భజనలు, ఆకాశదీపోత్సవములు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, , కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహా రెడ్డి, తో పాటు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి



తల్లాడ, నవంబర్ 12, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం ఆఫీస్‌లో రాజబోయిన సైదులు అధ్యక్షతన బుధవారం జరిగిన పార్టీ మండల కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హామీల అమలులో మోసం చేసిందన్నారు. హామీలు అమలయ్యేంత వరకు పోరాటానికి సిపిఎం పార్టీ సిద్దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, పులి కృష్ణయ్య, శీలం ఫకీరమ్మ, మన్నేపల్లి రామరావు, చల్లా నాగేశ్వరరావు, షేక్ మస్తాన్, సంగసాని వెంకటయ్య, పాటిబండ్ల సత్యనారాయణ, గంద్రమాల ఆనందరావు, కట్టా దర్గయ్య, అనుముల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహానికి విరాళం



తల్లాడ, నవంబర్ 12, ప్రభాతవార్త

మండల పరిధిలోని కుర్నవల్లిలో గల శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహానికి ప్రవాస భారతీయుడు నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు రూ. 6,11,116లు ఆలయ కమిటి నిర్వాహకులకు విరాళంగా అందజేశారు. గ్రామంలోని తిరుమల స్వయంభూ వెంకట చలపతి దేవస్థానం అభివృద్ధిలో భాగంగా నరేందర్‌రెడ్డి సతీమణి స్వప్న విగ్రహానికి విరాళం అందజేయడం పట్ల గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## క్రీడా పోటీల్లో లూర్దు మాత పాఠశాల విద్యార్థి ప్రతిభ

తల్లాడ, నవంబర్ 12, ప్రభాతవార్త



తల్లాడ పంచాయితీ శివారు నారాయణపురంలో ఉన్న లూర్దుమాత పాఠశాల విద్యార్థి అండర్ - 14 విభాగంలో 100 మీటర్ల రన్నింగ్‌లో రాష్ట్ర స్థాయిలో పోటీకి అర్హత సాధించారు. గత రెండు రోజుల నుంచి జరుగుతున్న క్రీడా పోటీల్లో యం. చరితేజ్ ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ప్రసన్న, పీఈటి చలపతిరావు, ఉపాధ్యాయులు చరితేజ్‌ను అభినందించారు.

## నిబంధనల మేరకే పత్తి కొనుగోలు చేస్తాం

### వైరా మార్కెట్ కమిటి కార్యదర్శి మోసినా సుల్తానా



తల్లాడ, నవంబర్ 12, ప్రభాతవార్త

తల్లాడలోని సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు చేస్తున్న కేంద్రంలో వైరా మార్కెట్ కమిటి కార్యదర్శి మోసినా సుల్తానా రైతులతో మాట్లాడారు. తేమ శాతం తక్కువ ఉన్న పత్తిని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో సీసీఐ కేంద్రాన్ని సందర్శించి, రైతులతో మాట్లాడారు. నిబంధనల ప్రకారమే పత్తి కొనుగోలు చేస్తామని, రైతులు అత్యుత్సాహంతో ఆందోళన చేయవద్దని, ఏమైనా సందేహాలుంటే ఉన్నతాధికారులకు సమాచారమివ్వమని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ వాసాల వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వేడుకలు

వైరా పట్టణం నవంబర్ 12 (ప్రభాతవార్త )



ఆంధ్ర బ్యాంకు స్థాపించి 102 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఖాతాదారుల్లో ముఖ్యులైన లయన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి లయన్ నంబూరు రామారావు యూనియన్ బ్యాంక్ మేనేజర్ కళ్యాణ్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ కళ్యాణ్ మాట్లాడుతూ పదివేలకు పైగా ఖాతాదారులున్న వైరా బ్రాంచ్ అందరి ఆదరభిమానాలతో ముఖ్యంగా ఖాతాదారులతో రైతులతో ముందుకు సాగుతోందని ఆంధ్ర బ్యాంకు 102సంవత్సరాలు పూర్తి అయిందని యూనియన్ బ్యాంకు ఐదు



సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఈ సందర్భంగా తెలిపారు. మరిన్ని సేవలు అందించడంలో యూనియన్ బ్యాంకు ఖాతాదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ పెరుమాళ్ళకృష్ణమూర్తి నంబూరిరామారావు మాట్లాడుతూ భారతదేశ వాణిజ్య బ్యాంకులలో ఆంధ్ర బ్యాంకు ఒకటని ఈ బ్యాంకును 1923 నవంబర్ 20న ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు మేధావి బహుముఖ ప్రజ్ఞశాలి అయిన భోగరాజు పట్టాభి సీతారామయ్య ఈ బ్యాంకును 1923 నవంబర్ 20న మచిలీపట్నంలో స్థాపించాడని పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు మేనేజర్ కళ్యాణ్ ఖాతాదారులతో రైతులతో మమేకమై రైతల లోన్లు విషయంలో డ్వాక్రా సంఘాలకు లోన్ విషయంలో మరింత పటిష్టంగా సేవలందిస్తున్నారని అభినందించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఫీల్డ్ ఆఫీసర్ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రైతాంగ సమస్యల పరిష్కారం కై ఖమ్మం చలో కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి.

తిరుమలాయపాలెం, నవంబర్ 12 (ప్రభాత వార్త )

రైతాంగ సమస్యలు పరిష్కారం కై చలో ఖమ్మం కలెక్టరేట్!!!అక్టోబర్ 27 నుంచి 31 వరకి ఎడతెరిపి లేకుండా కురిసినటువంటి మొంథా తుఫాన్ వలన నష్టపోయిన రైతాంగాని ఆదుకోవాలని,!!నవంబర్13 న ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాని విజయవంతం చేయాలని, జిల్లాలో ఉన్న రైతాంగాన్ని అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బజ్జూరి వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆరుగాలం కష్టపడి పనిచేసి పండించిన పంటలు చేతికి వచ్చిన సమయంలో మొంథా తుఫాను వలన వరి,పత్తి, మొక్కజొన్న, మిర్చి, పంటలు దెబ్బతిన్నాయన్నారు. తుఫాను వలన దెబ్బతిన్న వరి పంటకి ఎకరానికి రూ. 30,000 వేలు, పత్తికి 50,000 వేలు,మొక్కజొన్నకి రూ. 27000 వేలు,మిర్చికి రూ. 50000 వేలు, కూలిపోయిన ఇండ్లకు ప్రత్యేకంగా రూ.50,000 వేలు ఇవ్వాలని, చనిపోయిన రైతులకు!!రూ.25 లక్షలు ఇవ్వాలని, ఐకెపి సీసీఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటుచేసి తడిసినటువంటి పంటలను ప్రభుత్వ మద్దతు ధరతో ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలన్నారు. చనిపోయిన పశువులకు రూ. 70 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. రెవెన్యూ, అగ్రికల్చర్ ఆఫీసర్లతో సమగ్ర సర్వే చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ రైతాంగ సమస్యలు పరిష్కరించాలని నవంబర్ 13 వ తారీకున ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ ముందు ఉదయం 11:00 గంటలకు జరిగే ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాతంగి రామస్వామి, వై ప్రకాష్ కలకొండ సురేష్, శీలం సుదర్శన్, తోట అప్పారావు, చెరుకుపల్లి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయిలో బాలల క్రీడోత్సవాలు 2025



దుమ్ముగూడెం,ప్రభాతవార్త : సూది రెడ్డి నాగిరెడ్డి ఆది లక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపురంలో ప్రవాస ఆంధ్రులు రావులపల్లి సుజిత్, సింధు సౌజన్యంతో రావులపల్లి నాగభూషణం సుశీల జ్ఞాపకార్థం బాలల క్రీడోత్సవాలు 2025ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ పూజారి రత్నకుమారి బుధవారం ఘనంగా ప్రారంభించారు. బాలురకు కబడ్డీ, కోకో,వాలీబాల్ మరియు చెస్ జూనియర్ సీనియర్లకు బాలికలకు కబడ్డీ కోకో, చెస్ అదేవిధంగా అథ్లెటిక్స్ నిర్వహిస్తున్నట్టు పాఠశాల, ఫిజికల్ డైరెక్టర్ ఆర్.కేజియ తెలిపారు. ఈ నేపథ్యంలో మైనర్ గేమ్స్ స్కిప్పింగ్, రోప్, కప్పగంతులు, కుర్చీల ఆట తదితర అంశాల్లో కూడా పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ పోటీలను పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ అనిల్ కుమార్,డాక్టర్ మధుసూదన్, కె.వి వెంకట్రావు,పి.విజయబాబు, జి.రత్నకుమారి, బి.సాయి కుమారి,ఎస్.శేషయ్య,కె.సరోజిని,టి.రాంజీ,స్వచ్ఛ మిత్ర సేవకులు స్వరూప, తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీని తనిఖీ చేసిన వైద్యాధికారులు



దుమ్ముగూడెం,ప్రభాతవార్త : నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చైతన్య,జిల్లా మలేరియా మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ స్పందన ఆకస్మికంగా విచ్చేసి రికార్డులు తనిఖీ చేశారు. మెరుగు పరుచుకునే విధమైన సలహాలు ఇచ్చారు. కొత్తగా నిర్మాణం అవుతున్న టాయిలెట్స్ యొక్క నిర్మాణం పురోగతి పరిశీలించారు.డాక్టర్ స్పందన మందుల స్టోరేజ్ రూమ్, ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న టీకా కార్యక్రమం పరిశీలించారు.

# జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమం నూ జయప్రదం చెయ్యండి -బీఎస్పీ



చర్ల,ప్రభాతవార్త : చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో బుధవారం మండల కమిటీ సమావేశం పార్టీ మండల అధ్యక్షులు కొండా కౌశిక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు కొండా చరణ్ పాల్గొని మాట్లాడుతూ .. రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమం నూ త్వరిత్తగతిన పూర్తి చెయ్యాలని అయన మండల నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ నియోజక వర్గ ఉపాధ్యక్షులు పార్టీ చర్ల మండల ఇంచార్జ్ సామల ప్రవీణ్, పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్,ప్రధాన కార్యదర్శి కొప్పుల రాంబాబు, కోశాధికారి భాష, కార్యదర్శి పంబి కుమారి, సోషల్ మీడియా ఇంచార్జి చెన్నం పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీలు



**చర్ల,ప్రభాతవార్త :** జిల్లా డిఎంఅండ్ హెచ్ఓ ఆదేశాల మేరకు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చైతన్య చర్లలో ఉన్నటువంటి ప్రవేట్ ఆసుపత్రులు ల్యాబ్‌లను అకస్మికంగా తనిఖీ చేశారు. వారి దగ్గర ఉన్నటువంటి రికార్డులను, మందులు రియాజెన్సును పరిశీలించి వారికి తగు సూచనలు ఇచ్చారు. ఆసుపత్రులు మరియు ల్యాబ్‌లకు తప్పనిసరిగా పరిమిషన్ ఉండాలని సూచించారు. వారి యందు సూపర్వైజర్ ప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్ గోపి ఉన్నారు.

# 108 వాహనములో గర్భిణీ ప్రసవం



బూర్గంపహాడ్, నంబర్ 13, ప్రభాతవార్త: బూర్గంపహాడ్ మండల పరిధిలోని చింతకుంట గ్రామం మడివి రాజి అనే నిండు గర్భిణికి బుధవారం ఉదయం పురిటి నొప్పులు అధికమవడంతో ఆమె బంధువులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. తక్షణమే 108 వాహనము చింతకుంట గ్రామానికి చేరుకొని గోతుల తో ఉన్న రోడ్డు పైన వాహన డ్రైవర్ విజయ భాస్కర్ గర్భిణీ మహిళకు ఎటువంటి సౌకర్యం కలగకుండా అతి జాగ్రత్తగా వాహనం తీసుకు వెళుతున్న క్రమంలో మార్గమధ్యలో నొప్పులు అధికమవడంతో మార్గమధ్యలో వాహనాన్ని నిలిపివేశారు. సాధారణ కాన్పుతో ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రసవం అనంతరం తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని మెడికల్ టెక్నీషియన్ సుభద్ర తెలియజేశారు. దగ్గరలో ఉన్న మొరంపల్లి బంజర ప్రాథమిక వైద్యశాలకు తరలించారు. కాగా గర్భిణీ స్త్రీ పట్ల సకాలంలో స్పందించిన108 అంబులెన్స్ సిబ్బందికి చింతకుంట గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.


# భద్రాద్రి గిరిజన ఉత్పత్తులకు హైద్రాబాద్‌లో విశేష ఆదరణ

## -ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్






భద్రాచలం,ప్రభాతవార్త : హైదరాబాద్ శిల్పారామంలో జరుగుతున్న భారత్ సమ్మిట్ కార్యక్రమంలో భాగంగా భద్రాచలం ఐటిడిఎ ఆధ్వర్యంలో ఎం ఎస్ ఎం ఈ యూనిట్ గిరిజన మహిళలు మరియు డి ఆర్ డి ఏ ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు విశేష ఆదరణ లభిస్తుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.బుధవారం హైదరాబాదులోని శిల్పారామం లో ఆదివాసి గిరిజన మహిళలు ఏర్పాటు చేసిన వివిధ రకాల ఉత్పత్తులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేసి ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నట్లు ఆయన ఫోన్ ద్వారా తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన మహిళలు ఏర్పాటు చేసిన అటవీ ఉత్పత్తుల స్టాల్స్ సందర్శకులను ఎంతో ఆకట్టుకుంటున్నాయని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఆదేశానుసారం మరియు గిరిజన ఉత్పత్తులను ఖండంతరాలకు విస్తరింప చేయడానికి జిల్లా మహిళా సమైక్య మహిళలే కాక ఐటీడీఏ నుండి గిరిజన మహిళలు పాల్గొని తమ ఉత్పత్తులను మాదాపూర్ లోని శిల్పారామంలో జరిగే భారత సమ్మిట్ కార్యక్రమంలో ఇల్లందు మండలం మహిళలు పిండివంటల ప్రదర్శన, అలాగే వెదురు మరియు సిమెంట్తో తయారుచేసిన సాంప్రదాయ కథలు, కోయ కల్చర్ కు సంబంధించిన ఆర్ట్స్ మరియు ఫుడ్ క్రాఫ్ట్,ఇప్పపువ్వు లడ్డులు, ఇప్పపువ్వు బర్ఫీ, ఇప్పపువ్వు టీ పొడి, పొంగర్ పచ్చళ్ళు, కరక్కాయ పొడి ఎమ్మెస్ ఎం ఎ యూనిట్ ద్వారా ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంటుందని, సినీ ప్రముఖులు మరియు సందర్శకులు కూడా కొనుగోలు చేసి గిరిజన మహిళల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ డిపిఎం నాగజ్యోతి, గదల తయారీదారుడు కృష్ణమూర్తి, ఐటీడీఏ ఎస్ ఎం ఎస్ ఎం ఈ మహిళలు రామమ్మ, లలిత, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.




# వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంకు ఇటుకలు వితరణ హామీ

## -వితరణ హామీ చేసిన ప్రముఖ ఐటీసీ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్



భద్రాచలం,టౌన్,ప్రభాతవార్త : భద్రాచలం గోల్డ్ స్మిత్ కాలనీలో వేచి ఉన్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో పూజారి నివాస గృహము నిర్మాణ భాగంలో బుధవారం ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త ఐటిసి కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్‌ని కలిసి బ్రహ్మేంద్రస్వామి ఆలయ పూజారి నివాస గృహ నిమిత్తం వారికి తెలియజేశారు. సానుకూలంగా స్పందించిన పాకాల దుర్గాప్రసాద్ నిర్మాణానికి అవసరమైన ఇటుకలను ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అజీమ్, ఆలయ నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు కడియం రామాచారి, అధ్యక్షులు అనుగోజు నాగభూషణం. ఉపాధ్యక్షులు అను గోజు నరసింహ చారి, సహాయ కార్యదర్శి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖలోని పండిట్స్,పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలి

## -టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజు

దుమ్ముగూడెం,ప్రభాతవార్త : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్)రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల,విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై తీసుకున్న మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు మొదటి దశ పోరాట కార్యక్రమంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఏ హెచ్ ఎస్ ఆర్లగూడెం , ఏ జి హెచ్ ఎస్ రామచంద్రుని పేట ,ఏ జి హెచ్ ఎస్ రేగుపల్లి 2 ఏ హెచ్ ఎస్ కొత్తపల్లి ఏ హెచ్ ఎస్ నారాయణరావుపేట లో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,సిఆర్టిలు మరియు డైలీ వేజెస్ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఫ్లెక్సీ,కరపత్రాలు, ప్లకార్డులు చేత పట్టుకొని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాజు మాట్లాడారు. ఈ నిరసన ప్రదర్శన దుమ్ముగూడెంమండల అధ్యక్షులు కె. వెంకటేశ్వరరావు ,ప్రధాన కార్యదర్శి బి .రవి జిల్లా కౌన్సిలర్లు ఎస్ .శ్రీనివాసరావు పి .లక్ష్మయ్య లు ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు హరిలాల్, సురేష్, శ్రీనివాస్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏ .రామ చందు టి. వెంకటేశ్వర్లు లక్ష్మణ రావు , పాపారావు టి .హరిలాల్ కోటేశ్వరరావు, సైదులు, రాధాకృష్ణ, గోపాలకృష్ణ , ప్రతాప్ సింగ్ ,శివ ప్రసాద్, హరికృష్ణ, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆన్‌లైన్ ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపు సులభం...

**- భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ ఎస్ఈ గొట్టిముక్కుల మహేందర్**

కొత్తగూడెం, నవంబర్ 12 ప్రభాతవార్త:

రోజు రోజుకు సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న తరుణంలో విద్యుత్ బిల్లుల చెల్లింపుల విషయంలో వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లించడానికి ఆసక్తి చూపుతున్నారని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ స్పష్టం చేశారు. వినియోగదారుల సౌలభ్యం కోసం నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎన్‌పీడీసీఎల్) డిజిటల్ చెల్లింపుల విధానాన్ని విస్తృతంగా అందుబాటులోకి తీసుకొచ్చిందని, ప్రతి ఏటా 10 శాతం విద్యుత్ వినియోగదారులు తమ తమ నెల వారి విద్యుత్ బిల్లులను టీజిఎన్పిడిసిఎల్ యాప్, టి.వ్యాలెట్, గూగుల్ పే , ఫోన్ పే, పేటీఎం వంటి తదితర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా చెల్లిస్తున్నారని తెలిపారు. గత ఏడాది 2024 సంవత్సరంలో 74,410 వినియోగదారులు ఆన్ లైన్ ద్వారా చెల్లింపు చేయగా ఈ ఏడాది 2025 సంవత్సరంలో(నవంబర్ 11 వరకు) 75,229 వినియోగదారులు చెల్లించరాని తెలిపారు. .... ప్రయోజనాలు : 1. కార్యాలయ కౌంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఎక్కడి నుంచైనా చెల్లింపు చేసే సౌకర్యం. 2. కేవలం రెండు నిమిషాల్లో ఆలస్యం లేకుండా చెల్లించవచ్చు. 3. తక్షణంగా లావాదేవీ నమోదు. ప్రతి నెల విద్యుత్ బిల్లుల సమాచారం వినియోగదారునికి చేరవేయడం. 4. పారదర్శకమైన అకౌంటింగ్ వ్యవస్థ. 5. సురక్షి తమైన మరియు నమ్మదగిన చెల్లింపుల విధానం. విద్యుత్ వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లోని ప్లే స్టోర్ లో టీజీఎన్‌పీడీసీఎల్ అని టైప్ చేసి డౌన్ లోడ్ చేసుకొని అందులో విద్యుత్ బిల్లు పై ఉన్న యుఎస్సి నంబర్ నమోదు చేసుకొని ప్రతి నెల విద్యుత్ బిల్లులను చెల్లించాలని కోరారు. అలా చెల్లించడం వలన ప్రతి నెల చెల్లించవలసిన మొత్తం అప్రమత్త సమాచారం ముందే పంపిస్తుందని స్పష్టం చేశారు. టీజీఎన్‌పీడీసీఎల్ వినియోగదారులకు మరింత నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా సులభతరం చేయడం, ఆధునీకరించడం దిశగా నిరంతరం కృషి చేస్తుందని వివరించారు.



చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## అంతర్జాతీయ వయో వృద్ధుల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

కొత్తగూడెం, నవంబర్ 12 ప్రభాతవార్త:



అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జరుగుచున్న ఈ నెల 12 వ తారీఖు నుండి 19 వరకు జరుగుతున్న అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా నేడు అడిషనల్ కలెక్టర్ విద్యా చందన (లోకల్ బాడీస్) , జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో సంయుక్తంగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ... అన్ని లైన్ డిపార్ట్మెంట్స్, స్వచ్ఛంద సంస్థలు ఈ వారోత్సవాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా మాట్లాడుతూ... నేటి సమాజంలో వృద్ధులు ఆదరణకు నోచుకోవడం లేదని, కొంతమంది కుటుంబ సభ్యులు వృద్ధులను పోషణ బాధ్యతలు నిర్వహించకుండా వారిని హింసిస్తున్నారని, వయో వృద్ధులకు ఉన్న చట్టం, హక్కును అందరికీ తెలిసేలా ఈ వారం రోజులు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సైదులు, సీనియర్ సిటిజన్స్ సభ్యులు నాగేశ్వరరావు, సందీప్, బ్రహ్మ కుమారి మహేశ్వరి, సిడిపివోలు పద్మ, లక్ష్మీ ప్రసన్న, కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి వితరణ...

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 12 ప్రభాతవార్త:



జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెంలో చదివి గ్రూప్ ఫోర్ లో ఉద్యోగం సాధించిన నాగరాజు తాను గ్రంథాలయంలో చదివి మంచి ఉద్యోగం సంపాదించుకున్నాను అని గ్రంథాలయంలు తనకు ఎంతగానో సహాయ పడినవి అని కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథాలయమునకు మాక్సిన్ స్టాండ్ ను బహుకరించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ... నిరుపేద కుటుంబంలో నుంచి కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించటం నేటీ పోటీ ప్రపంచంలో ఆదర్శంగా తీసుకొని అందరూ చదివి మంచి ఉద్యోగాలు సంపాదించుకోవాలని వితరణగా ఇచ్చిన నాగరాజును ప్రశంసించి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గంధపాలకురాలు జి మణి మృదుల, విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

## రేపు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్

**- సీఎంపిఎఫ్ పెన్షనర్ల కొరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్‌ల నిర్వహణ**

రుద్రంపూర్, నవంబర్ 12 ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగముగా దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్స్ లో "డిజిటల్ సాధికారత" పెంచాలనే ఉద్దేశం తో పెన్షనర్స్ అందరూ తమ ఆండ్రాయిడ్ మొబైల్ నుండే మొబైల్ అప్లికేషన్ ద్వారా సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు అవగాహన కల్పించేందుకు క్యాంపులను నిర్వహించవలసినదిగా ఆదేశించారు. దానికి అనుగుణంగా సింగరేణి సంస్థ కోల్ మైన్ ప్రావిడెంట్ ఫండ్ సంస్థల ఆధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లను నిర్వహించబోతున్నారు. ఇందులో భాగముగా కొత్తగూడెం ఏరియాలో శుక్రవారం ఉదయం 10 గంటలకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ ను ఆర్.సి.ఓ.ఎ క్లబ్, రుద్రంపూర్, కొత్తగూడెం ఏరియా నందు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం డి రజాక్ కొత్తగూడెం ఏరియా లోని సింగరేణి మాజీ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ప్రకటనలో తెలిపారు.

## డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ ఆధ్వర్యంలో రీజినల్ క్రికెట్ పోటీలు



రుద్రంపూర్, నవంబర్ 12 ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు గారి ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలో డబల్యూపిఎస్ జిఏ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రీజినల్ క్రికెట్ పోటీను ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ రుద్రంపూర్, కొత్తగూడెం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరై మాట్లాడుతూ... క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి కంపెనీ లెవెల్, కోల్ ఇండియాలో పాల్గొన్ని అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కొత్తగూడెం ఏరియా ప్రతిభ చూపాలని క్రీడలో పాల్గొనుటకు వచ్చిన క్రీడాకారులకు తెలియజేశారు, క్రికెట్ క్రీడా వ్యక్తిగత ప్రదర్శనతో ఆధారపడి ఉండదని, సమిష్టి కృషితో ఏ జట్టు అయితే ఉత్తమ ప్రదర్శన ఇస్తుందో ఆ జట్టు మాత్రమే వారు ఆడిన క్రీడా విజేతగా నిలుస్తారని ఇదే స్ఫూర్తితో మన సింగరేణిలో కూడా కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను సమిష్టి కృషితోనే సాధించగలమని క్రీడల్లో పాల్గొనకు వచ్చిన ఉద్యోగులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఎఐటియూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె. గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డివైపిఎం జి.హరీష్ (హానరరీ సెక్రటరీ), ఎం.సి. పోస్నెట్ అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైసర్ అండ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కార్పొరేట్, కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ భూక్యా భీముడు, జనరల్ కెప్టెన్ బి. వెంకటేశ్వర్లు, క్రికెట్ కెప్టెన్ సిహెచ్. సాగర్, క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## నూరేళ్ల ముగింపు వేడుకను ఉత్సాహ జరుపుకుందాం...

పాల్వంచ టౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త:

ఖమ్మం కేంద్రంగా డిసెంబర్ 26న జరిగే సిపిఐ శత వసంతాల ఉత్సవ ముగింపు సభను ఉత్సాహభరితంగా జరుపుకుందామని, ఇందుకోసం కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. పాల్వంచ పట్టణ పరిధిలోని విగలాంగుల కాలనీ లోని శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాల్లో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మున్నా లక్ష్మీ కుమారి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ, మండల, పట్టణాల కార్యదర్శుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... భారత దేశ స్వతంత్రాని కంటే ముందే కాన్పూర్ లో ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) దేశ స్వతంత్ర సంగ్రామంలో తనదైన పాత్ర పోషించిందన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి భారతదేశానికి విముక్తి కలిగించేందుకు ఎందరో కమ్యూనిస్టు యువకిశోరాలు తన ప్రాణాలను పణంగా పెట్టారని చెప్పారు. ఆనాటి నుండి నేటి వరకు పేదలు బడుగు బలహీన వర్గాలకు ఎర్రజెండా అండగా ఉందని. భారత గడ్డపై నూరేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని చెప్పారు. నిత్యం ప్రజలతో మమేకమై ఉన్న ఈ పార్టీ మరో వందేళ్లు కూడా మనగలదు అనడానికి ఎలాంటి సందేహం లేదని, ప్రజా క్షేత్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు చేసే పార్టీలను ఎన్నేళ్లవరకైనా ప్రజలు ఆదరిస్తారని, అందుకు సిపిఐ ఏ నిదర్శనం అన్నారు. ఖమ్మం కేంద్రంగా జరిగే శతవసంతాల ముగింపు సభకు 40 దేశాల నుండి ప్రతినిధులు తరలిరానున్నారని, కవులు మేధావులు కళాకారులు ఈ వేడుకలో పాల్పంచుకుంటున్నారని చెప్పారు. ఈ జిల్లా నుండి 3000 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లును కవాతు కోసం సిద్ధం చేస్తున్నాము అని, అందుకోసం జిల్లా వ్యాప్తంగా 10 కేంద్రాలలో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తలిపారు. వేలాది మందితో నిర్వహించనున ఎర్ర కవాతుతో ఖమ్మం పట్టణం మరింత అరుణ వర్ణంగా మారనుందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ... వందేళ్ల ముగింపు సందర్భంగా సుమారు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ జరగనుందని చెప్పారు. కమ్యూనిస్టులకు కాలం చెల్లిందంటూ అవాకులు చెవాకులు పేలిన వారికి ఈ వేడుక చెంప పెట్టు కానుందాన్నారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా జీపుజాతాలు ప్రారంభంకానున్నాయని, సిపిఐ చరిత్ర, పోరాటాలను ప్రతి ఒక్కరికి తెలిపే విధంగా ఇంటింటి ప్రచారం, నిధి సమీకరణ సాగుతుందని తెలిపారు. ఈ ముగింపు సభ దేశ చరిత్రలోనే ఓ మైలురాయిగా నిలిచే విధంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి లక్షలాదిగా ప్రజలను కదిలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు సారయ్య, సరెడ్డి పుల్లారెడ్డి, రేసు ఎల్లయ్య చంద్రగిరి శ్రీనివాసరావు సాలిగంటి శ్రీనివాస్, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, భూక్య దాసురు, కమటం వెంకటేశ్వర్లు దేవరకొండ శంకర్ బంధం నాగయ్య ముప్వ వెంకటేశ్వర్లు తాతాజీ, మండల, పట్టణ కార్యదర్శులు ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.



## కొండం వెంకన్నను పరామర్శించిన కొత్వాల

పాల్వంచ టౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త:





పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్ తల్లి కొండం వెంకమ్మ ఇటీవల మరణించారు. పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో ఆమె కుమారుడు అయోధ్య బాబు గృహంలో ఆమె చిత్రపటానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె కుమారులు కొండం పుల్లయ్య, కొండం అర్జునరావు, కొండం వెంకన్న, కొండం అయోధ్య బాబు ,లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, పైడిపల్లి మహేష్, గద్దల రమేష్, మాలోత్ నందా నాయక్, చౌగాని పాపారావు, వై వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జన్కో సీఎండీని కలిసిన డిప్లొమా ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్

- ప్రమోషన్, పలు సమస్యలపై వినతి
- సానుకూలంగా స్పందించిన చైర్మన్, హెచ్ఆర్‌లు

పాల్వంచ టౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త:



తెలంగాణ జెన్కోసిఎండిని కలసిన వివిధ సంఘాలు. సోమవారం నాడు ఆలిండియా భారతీయ మజ్దూర సంగ్ వైస్ ప్రెసిడెంట్ సుంకర మల్లేశం, తెలంగాణ రాష్ట్ర భారతీయ మజ్దూర్ సంఘ వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్ జి, తెలంగాణ డిప్లమా ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర ప్రెసిడెంట్ విశ్వేశ్వరరావు లు జన్కో సీఎండి హరీష్, జెన్కో, ట్రాన్స్కో హెచ్ ఆర్ లను కలిశారు. డిప్లమా ఇంజనీర్స్ చాలా కాలం నుండి పెండింగ్లో ఉన్నటువంటి ప్రధాన సమస్య సబ్ ఇంజనీర్ నుండి ఏ ఈ/ ఏ ఈ ఈ ట్రాన్స్ఫర్ పాలసీ, మెడికల్ గ్రౌండ్స్ లో ఉన్న వారికి మొదట ప్రాధాన్యత పరిగణంలోకి తీసుకోవాలని తెలిపారు. గత 15 సంవత్సరముల నుండి జన్కో లో సబ్ ఇంజనీర్ నియామకం జరగలేదని ఇతరత్రా డిప్లమా ఇంజనీర్స్ పలు సమస్యలపై క్లుప్తంగా జన్కో సీఎండి హరీష్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి వీర్రాజు వివరించగా సిఎండి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు. అనంతరం జన్కో డైరెక్టర్ హెచ్ఆర్, ట్రాన్స్కో డైరెక్టర్ హెచ్ఆర్ లను కలిసి డిప్లమా ఇంజనీర్ సమస్యల్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నరహరిశెట్టి సురేష్, యమ్మన కోటేశ్వరరావు, వీరమల్లు రఘు కృష్ణ, రావు స్పందన, జెన్కో ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు, వైస్ ప్రెసిడెంట్ కేశపోయిన కోటేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ మర్లపాటి రాజు తెలంగాణ డిప్లమా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ అసోసియేషన్ , భారత్ మజ్దూర్ సంఘ రీజనల్ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## శేష జీవితం ప్రశాంతంగా గడపండి

- ఎస్.జె.కె. అహ్మద్ ఏ.వి. రాఘవులుకు ఆత్మీయ వీడ్కోలు
- రిటైర్డ్ ఉపాధ్యాయులు ఏ.వి. రాఘవులుకు ఘన సన్మానం

పాల్వంచ టౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త:



ఉపాధ్యాయుడిగా, సామాజిక సేవకుడిగా నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేసిన ఏ.వి. రాఘవులుకు తమ కుటుంబ సభ్యుల మధ్య శేష జీవితాన్ని సుఖసంతోషాలతో ప్రశాంతంగా గడపాలని నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆకాంక్షించారు. బుధవారం పాల్వంచ పట్టణ పరిధి వనమా కాలనీలోని నేతాజీ యువజన సంఘం కార్యాలయంలో జనతా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ఏ.వి. రాఘవులుకు ఆత్మీయ వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.జె.కె. అహ్మద్‌తో పాటు వివిధ సంఘాల నాయకులు ఏ.వి. రాఘవులును ఘనంగా సన్మానించి, కేక్ కటింగ్ చేశారు. అనంతరం ఎస్.జె.కె. అహ్మద్ మాట్లాడుతూ... మూడు దశాబ్దాల క్రితం ఆంధ్రప్రదేశ్‌లోని కిర్లంపూడి నుండి పాల్వంచకు వచ్చి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించిన ఏ.వి. రాఘవులుకు, పాఠశాలలో బోధనతోపాటు నిరుపేద విద్యార్థులకు ఉచిత ట్యూషన్లు చెప్పి వారి భవిష్యత్తు మెరుగుపడేలా కృషి చేశారన్నారు. పదవీ విరమణ అనంతరం జనతా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శిగా సేవలు అందిస్తూ సామాజిక కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషించారని తెలిపారు. నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ చేపట్టిన ప్రతి సేవా కార్యక్రమంలోను చురుకుగా పాల్గొంటున్న రాఘవులు క్రమశిక్షణ, స్నేహపూర్వకతతో అందరిమన్ననలు పొందారని కొనియాడారు. ప్రస్తుతం వయోభారం దృష్ట్యా తన సొంత ఊరు కిర్లంపూడికి వెళ్తున్న ఏ.వి. రాఘవులుకు తన కుటుంబ సభ్యులతో సంతోషంగా, ప్రశాంతంగా శేష జీవితం గడపాలని కోరారు . ఈ కార్యక్రమంలో జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు ఎం.డి. మంజూర్, తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు, సీనియర్ వైద్యులు డాక్టర్ నామా బుచ్చయ్య, నేతాజీ యువజన సంఘం సభ్యులు సయ్యద్ నుమాన్, సయ్యద్ అక్బర్, జిల్లేపల్లి స్టాలిన్, ఎం.డి. బాబర్, ఓం ప్రకాష్, వేలాద్రి, జె.రమణ, గద్దర్ భాష, ఎం.డి. రావూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన కార్మికుల బిల్లులు మంజూరు చేయాలి

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 12:



ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్ల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారి డిమాండ్ చేశారు. సిఐటియు మండల మహాసభ కామ్రేడ్ కంగాల బుచ్చయ్య భవన్ లో కామ్రేడ్ పూనెం ఝాన్సీ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆగస్టు నెల నుంచి నేటి వరకు మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయటం లేదని అన్నారు. దీని కారణంగా కిరాణా దుకాణాల్లో కోడిగుడ్లు, అవసరమైన సరుకులు అప్పులు చేసి మధ్యాహ్న భోజనాన్ని తయారు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు మంజూరు చేయాలని లేని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం సిఐటియు మండల నూతన కన్వీనర్ గా బోడ అభిమిత్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సభలో సిఐటియు మండల నాయకులు నీలిమ, వెంకటలక్ష్మి మ్మ, రాజ్యలక్ష్మి మ్మ, తిరుపతమ్మ, విజయలక్ష్మి మ్మ, తదితరులు పాల్గొన్నారు.




## పండిట్స్,పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలి

- సిఆర్టిలను, డైలీ వేజెస్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలి

పాల్వంచ టౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త:



కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలో, ఉన్నతికరించిన ఆశ్రమ హైస్కూల్లో రెగ్యులర్ టీచర్ పోస్టులు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ పోస్టులు వెంటనే మంజూరు చేయాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి ఉమాదేవి అన్నారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్)రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పాల్వంచ మండల కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల, విద్యార్థుల,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై తీసుకున్న మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మొదటి దశ పోరాట కార్యక్రమంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఏ హెచ్ ఎస్ పాల్వంచ , ఏ జి హెచ్ ఎస్ పాల్వంచ , మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని లో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిఆర్టిలు, డైలీ వేజెస్ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఫ్లెక్సీ,కరపత్రాలు, ప్లకార్డులు చేత పట్టుకొని నినాదాలు చేస్తూ నిరసన తెలుపడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా జిల్లా కార్యదర్శి డి ఉమాదేవి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఏ యాజమాన్యంలో కూడా పండిట్,పీఈటి పోస్టులు లేవని,అన్ని యాజమాన్యాలలోని పండిట్స్, పిఈటి పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇచ్చారని,కేవలం గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో మాత్రమే పండిట్, పిఈటి పోస్టులు కొనసాగుతున్నాయని,వెంటనే వాటిని అప్గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు ఇవ్వాలని,గత 25 సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖలో సిఆర్టిలు వెట్టిచాకిరికి గురవుతూ వారి జీవితాన్ని గిరిజన సంక్షేమ శాఖకు అంకితం చేసి పనిచేస్తున్నారని,వారి సర్వీస్ ను వెంటనే రెగ్యులరైజ్ చేసి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,30 సంవత్సరాలుగా డైలీ వేజెస్ వర్కర్లు చాలీచాలని వేతనంతో పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి యొక్క వేతనాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నదని,అటువంటి ప్రయత్నాలను విరమించుకొని వారి సర్వీసును రెగ్యులరైజ్ చేసి వారికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, విద్యాశాఖలో మాదిరిగానే గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు మరియు పదోన్నతులు చేపట్టాలని,కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు పాటర్న్ ప్రకారం రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని,అన్ని వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేసి పదవ తరగతి వరకు ఉన్నతీకరించాలని, అన్ని ఆశ్రమ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా,సెక్షన్ల ఆధారంగా పోస్టులను మంజూరు చేయాలని, అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని,317 జీవో అప్పీల్స్ అన్నింటిని పరిశీలించి,పరిష్కరించి వారికి న్యాయం చేయాలని అన్నారు. నిరసన ప్రదర్శనలో పాల్వంచ మండల అధ్యక్షులు బి.సుక్య, ప్రధాన కార్యదర్శి కె రామనాథం జిల్లా కౌన్సిలర్ బి చెన్నారావు గెజిటెడ్ హెడ్మాస్టర్స్ జి బద్రి గారు చందు గారు లక్ష్మీ మ్మ గారు మరియు ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు కోటేశ్వరరావు బాలు కాంతారావు వెంకటేశ్వర్లు అనిత తదితరులు పాల్గొన్నారు.

## జనరల్ అసిస్టెంట్ ట్రైనీ డిసిగ్నేషన్ కోసం కృషిచేస్తున్నాం

పాల్వంచ, నవంబర్ 12 ప్రభాతవార్త:


భవిష్యత్తులో బదిలీ వర్కర్ అనే డిసిగ్నేషన్ లేకుండా జనరల్ అసిస్టెంట్ ట్రైనీ డిసిగ్నేషన్ కోసం కృషిచేస్తున్నామని గుర్తింపు సంఘం ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ వెల్లడించారు. గుర్తింపు సంఘం ఒత్తిడివల్ల గడిచిన 2024 సంవత్సరంలో మైన్స్ , డిపార్ట్మెంట్స్ నందు 190/240 మాస్టర్స్ పూర్తి చేసిన బదిలీవర్కర్లకు ఏరియా వారీగా జనరల్ అసిస్టెంట్ గా క్రమబద్ధీకరణ చేస్తూ వివరాలు వివరాలు వెల్లడించిన యాజమాన్యం. రామగుండం2: 299 మంది, భూపాలపల్లి: 252 మంది, శ్రీరాంపూర్: 236 మంది, రామగుండం3 అడ్రియాల: 167 మంది, రామగుండం1: 162 మంది, మందమర్రి: 65 మంది, కార్పోరేట్: 21 మంది, కొత్తగూడెం: 21 మంది, మణుగూరు: 18 మంది, బెల్లంపల్లి: 11 మంది, ఇల్లందు: 6 మంది, మొత్తం 1258 మంది బదిలీ వర్కర్లకు జనరల్ అసిస్టెంట్ కేటగిరి1గా క్రమబద్ధీకరణ లెటర్లు ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

## నూతన విద్యుత్ పవర్ ట్రాన్స్ ఫారం ఏర్పాటు

ప్రభాతవార్త ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం మండలం .వెంకటాపురం సబ్ స్టేషన్ నందు ప్రస్తుతం ఉన్న 5ఎంవీఏ పవర్ ట్రాన్స్ ఫారం తో పాటు అదనంగా మరొక నూతన 5ఎంవీఏ ట్రాన్స్ ఫారం ఖమ్మం ఎంఆర్‌టీ డీఈ బద్రు పవర్ గారు ప్రారంభించారు. ఈ ట్రాన్స్ ఫారం ఏర్పాటుతో ప్రస్తుతం ఉన్న పవర్ ట్రాన్స్ ఫారం నందు ఏదైనా అవాంతరాలు తలెత్తి విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు అదనంగా ఏర్పాటు చేసినటువంటి పవర్ ట్రాన్స్ ఫారం ద్వారా వినియోగదారులకు అంతరాయాలు లేని నిరంతర విద్యుత్ సరఫరా అందించే అవకాశం ఏర్పడింది. ఈ పవర్ ట్రాన్స్ ఫారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు, మధిర సబ్ డివిజన్ ఏడీఈ ఎం. అనురాధ, ఎర్రుపాలెం సెక్షన్ ఏఈ జీ. అనూష, ట్రాన్స్ ఫారమ్స్ ఏఈ బొజ్జ నాయక్, లైన్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య తదితర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.






## తెలంగాణ రైజింగ్‌లో క్రీడలది కీలక పాత్ర కావాలి

### - మధిరలో ప్రారంభమైన అండర్ 14 జిల్లాస్థాయి వాలీబాల్ క్రీడలు

మధిర నవంబర్ 12 ప్రభాతవార్త :





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విజయంతో చేపట్టిన తెలంగాణ రైసింగ్ కార్యక్రమంలో క్రీడలు క్రీడాకారులు కూడా కీలక పాత్ర పోషించాల్సి ఉందని అతిథులు పేర్కొన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా స్థాయి అండర్ 14 అండర్ 17 బాల బాలికల వాలీబాల్ పోటీలు మధిరలోని టీవీఎం ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు కొనసాగనున్న ఈ పోటీలను మధిర తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, ఎంఈఓ వై ప్రభాకర్, పట్టణ సీఐ దోమల రమేష్, మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ వై రామారావు ఆర్గనైజింగ్ సెక్రటరీ వై చిన్ని ప్రారంభించారు. జాతీయ పతాకాన్ని తాసిల్దార్ క్రీడా ప్రతాకాన్ని సీఐ ఆవిష్కరించి విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించే దిశగా రేసింగ్ తెలంగాణ లో భాగంగా ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. గ్రామీణ స్థాయి లో ఉన్న క్రీడాకారులను వారిలోని క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ పోటీలో నిర్వహించడం ద్వారా జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని పొందుతారని అన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడాంశాలపై కూడా తమ కౌసల్యాన్ని పెంచుకునే దిశగా పాఠశాలలు కళాశాలలో క్రీడల్లో పాలుపంచుకోవాలని కోరారు. మొదటి రోజు అండర్ 14 బాల బాలికలకు నిర్వహించారు. గురువారం అండర్ 17 బాల బాలికలకు వాలీబాల్ జిల్లా పోటీలు నిర్వహిస్తారు. జిల్లాలో మొత్తం 22 మండలాల క్రీడాకారులు, 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విజేతలు వీరే :అండర్ 14 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి ఖమ్మం (ఉత్తరం) ద్వితీయ బహుమతి ఖమ్మం (దక్షిణం) మూడో బహుమతి ఏనుకూరు దక్కించుకున్నాయి.బాలికల విభాగంలో ప్రథమ బహుమతి ఖమ్మం (దక్షిణం) ద్వితీయ బహుమతి ముదిగొండ తృతీయ బహుమతి ఎర్రుపాలెం. గెలుచుకున్నాయి. గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు విజేతలకు అతిథుల చేతుల మీదుగా అందించారు. హై కేర్ హాస్పిటల్ మధిర సౌజన్యంతో క్రీడాకారులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో గేమ్స్ జాయింట్ సెక్రెటరీ ఆదర్శ్ కుమార్, వీర రాఘవయ్య, పూర్వ విద్యార్థి మిర్యాల రమణ గుప్తా, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీహరి, జి.శ్యాంబాబు, పవన్, ఫిజికల్ డైరెక్టర్స్ మారబత్తుల జమలయ్య, శ్రీనివాస్ రెడ్డి, చైతన్య, వేణుగోపాల్, మాధవరావు, నరసింహారావు, సునీల్, అపర్ణ, జి. సత్యనారాయణరెడ్డి, ఎం. నాగేశ్వరరావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## అండర్ 14 జిల్లా రాష్ట్ర క్రీడా పోటీలలో భరత్ విద్యార్థులు

**మధిర నవంబర్ 12 ప్రభాతవార్త:** అండర్ 14 క్రీడలలో భరత్ విద్యార్థులు వాలీబాల్ కబడ్డీ అథ్లెటిక్స్ విభాగాల్లో ప్రతిభను చూపించి జిల్లా రాష్ట్రస్థాయిలో భరత్ స్కూల్ విద్యార్థులు పలువురి ప్రశంసలు పొందారు. పాఠశాలకు చెందిన యరమల శ్రీనివాసరెడ్డి,ఉమ్మినేని కీర్తన వాలీబాల్ కబడ్డీ పోటీలకు జిల్లా స్థాయి లో ఎంపిక అయ్యారు. అలాగే 100మీ.. రన్నింగ్ రేస్ లో ఎస్కే.అర్బాజ్ జిల్లా స్థాయి నుండి స్టేట్ కాంపిటీషన్ కి ఉమ్మడి ఖమ్మం జిల్లా టీంకు ఎంపికయ్యాడు. ఈ విద్యార్థులను భరత్ విద్యాసంస్థల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ జింకలకోటేశ్వరరావు, పి ఈ టి నీలిమ తదితరులు అభినందించారు.




## జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణికి సొసైటీ చైర్మన్ యలగొండ స్వామి ఘన సన్మానం

ముదిగొండ ప్రభాతవార్త, నవంబర్ 12 :

ముదిగొండ మండలం గంధశిరి గ్రామానికి చెందిన క్రీడాకారిణి బుయ్య ఉమా చదువు డిగ్రీ పూర్తి చేసి రాష్ట్ర స్థాయి సెప్టెంబర్‌లో సికింద్రాబాద్‌లో జరిగిన 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొని మొదటి స్థానంలో నిలిచింది. అనంతరం గోవాలో జరిగిన జాతీయ స్థాయి క్రీడల్లో 100, 400, 1500 మీటర్ల పరుగు పందాలలో రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించింది.ఈ విజయాన్ని పురస్కరించుకొని ముదిగొండ సొసైటీ కార్యాలయంలో చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి సిబ్బందితో కలిసి బుయ్య ఉమాను శాలువాతో సన్మానించి అభినందించారు.క్రీడారంగంలో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



## సామినేని హత్య దారుణమైన ఘటన...

### - సామినేని హంతకులను వెంటనే అరెస్టు చేయాలి
### - దేశవ్యాప్తంగా రామారావు సమస్మరణ సభలు
### - ఆల్ ఇండియా కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్

చింతకాని ప్రభాతవార్త నవంబర్ 12 :



సామినేని రామారావు హత్య దారుణమైన ఘటనని దేశవ్యాప్తంగా రామారావు సంస్మరణ సభలు నిర్వహించనున్నట్లు ఆల్ ఇండియా కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు విజ్జు కృష్ణన్ తెలిపారు. మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు సామినేని రామారావు కుటుంబ సభ్యులను బుధవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా సామినేని రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామినేని రామారావు భార్య స్వరాజ్యం, కుమారుడు విజయకుమార్ ని పరామర్శించి ఓదార్చారు.సంఘటన జరిగిన తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వరాజ్యం తన భర్తను కాంగ్రెస్ గూండాలు రాజకీయంగా ఎదుర్కోలేకనే అత్యంత కిరాతకంగా హత్య చేశారని వివరించారు. హంతకులను వెంటనే అరెస్టు చేసే విధంగా పార్టీ నాయకులు కృషి చేయాలని ఆమె ఆయనను కోరారు. అనంతరం సంఘటన స్థలాన్ని ఆయన పరిశీలించారు.ఆనాటి సంఘటన జరిగిన తీరును ఆయనకు మడిపల్లి గోపాలరావు, కుమారుడు విజయకుమార్ వివరించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సామినేని రామారావు మృదు స్వభావని అన్నారు. రైతు సమస్యలపై తాను రామారావు కలిసి 2009 పనిచేశామన్నారు. రైతు సమస్యలపై సంపూర్ణమైన అవగాహన కలిగిన వ్యక్తి ఆయన అన్నారు. రామారావు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా పనిచేసిన సమయంలో రైతు సంఘం సమావేశాలలో పాల్గొనేందుకు తాను ఢిల్లీ నుంచి వచ్చే వాడినని తెలిపారు. రామారావు రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో వివరిస్తుంటే తాను అనేకసార్లు ఆశ్చర్యపోయానన్నారు. రామారావు దమ్మున్న నాయకుడు అన్నారు. ప్రతినిత్యం రైతు సమస్యలపై ఆలోచించే వారన్నారు. రామారావు తో తనకు ఎంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అటువంటి వ్యక్తి రైతు సంఘంలో పనిచేయటం గర్వకారణం అన్నారు. రామారావు జనప్రియ నేత అన్నారు. అదే వర్గ శత్రువులకు భయం పట్టుకుందన్నారు. అభయంతోనే కాంగ్రెస్ గుండాలు రామారావుని హత్య చేశారన్నారు. పాతర్లపాడు గ్రామ సర్పంచ్ గా 40 ఏళ్ల పాటు సుదీర్ఘంగా పనిచేయటం అంటే మామూలు విషయం కాదన్నారు. రామారావు హత్య విషయంపై తెలంగాణ రాష్ట్ర సిపిఎం నాయకులు మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డిని కలిసి వెంటనే నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. అఖిల భారత కిసాన్ సభ నాయకత్వంలో అమరారంతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. రామారావు చూపిన దారిలో మనం అందరం కలిసి పనిచేయాలన్నారు. వర్గ శత్రువులపై పోరాటం చేయటమే మనం రామారావుకి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. మన పార్టీ బలం పెంచుకోవాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించాలని పిలుపునిచ్చారు.హంతకులను అరెస్టు చేసే వరకు తాము ప్రభుత్వంపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఆయన వెంట తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పి జగ్గారెడ్డి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మూడ్ శోభన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మండల కార్యదర్శి రావబంటి రాము, సిపిఎం బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్, తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం చింతకాని సీనియర్ నాయకులు వత్స వాయి జానకి రాములు, కొండ్రు జానకి రామయ్య, మునుకుంట్ల సుబ్బారావు, పాతర్లపాడు సిపిఎం నాయకులు, తదితరులు ఉన్నారు.

## నేడు ముదిగొండ మండలంలో ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క పర్యటన

*ముదిగొండ ప్రభాతవార్త, నవంబర్ 12 :*

ముదిగొండ మండలంలోని గంధశిరి గ్రామంలో నేడు జరగబోయే శ్రీ సుందర మాలేశ్వరస్వామి వారి ఆలయ శంకుస్థాపన మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క నేడు గంధసిరి గ్రామంలో పర్యటించనున్నారు.

# సింగరేణి సత్తుపల్లి ఏరియా లక్ష్యం 14.44 మిలియన్ టన్నులు..

**- 86. 44 లక్షల టన్నుల చేరిన బొగ్గు ఉత్పత్తి**

**- ప్రభాతవార్తతో సింగరేణి జిఎం. శ్రీనివాస్..**

**- త్వరలో జిఎం కార్యాలయం ప్రారంభిస్తాం..**

**సత్తుపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త :**

సింగరేణి సత్తుపల్లి ఏరియా కు బొగ్గు ఉత్పత్తి సంస్థ నిర్దేశించిన లక్ష్యం 14.44 మిలియన్ టన్నుల ఉత్పత్తిగాను ఇప్పటివరకు 86.44 లక్షల టన్నుల ఉత్పత్తి చేయటం జరిగిందని సత్తుపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ తెలిపారు. సింగరేణిసత్తుపల్లి ఏరియాగా ఏర్పడిన తర్వాత తొలిసారిగా జనరల్ మేనేజర్ గా విధుల్లో జాయిన్ అయినా చింతల శ్రీనివాసును సత్తుపల్లి లోని తన కార్యాలయంలో బుధవారం కలిసిన ప్రభాతవార్తతో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు. ఏప్రిల్ ఒకటి నుంచి మార్చి 31 వరకు సత్తుపల్లి ఏరియాలోని జేవిఆర్ ఓసీ కిష్టారం ఓసీలకు నిర్దేశించిన సింగరేణి లక్ష్యం 14.44 మిలియన్ల టన్నుల బొగ్గు ఉత్పత్తిగాను ఇప్పటివరకు ఏరియాకు 86.44 లక్షల టన్నులు ఉత్పత్తి సాధించి 60 శాతం లక్ష్యం చేరుకున్నామని ఆయన అన్నారు. జెవిఆర్, కిష్టారం ఓపెన్ కాస్ట్ లలో 296 లక్షల క్యూబెక్కుమీటర్ల ఓవర్ బర్డ్ నిగాను, ఇప్పటివరకు 328 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ లక్ష్యాన్ని అధికమించి 111 ఓబి సాధించామని జిఎం శ్రీనివాస్ అన్నారు. సింగరేణిసంస్థ నిర్దేశించిన 14.44 మిలియన్ల టన్నుల బొగ్గు లక్ష్యం సంస్థ నిర్దేశించిన సమయానికి అధికారులు ,కార్మికులు, సహాయ సహకారాలతో అధికమిస్తామని జిఎం శ్రీనివాస్ చెప్పారు.



సింగరేణి జిఎం శ్రీనివాస్‌తో ప్రభాతవార్త

.సింగరేణి సత్తుపల్లి ఏరియాగా నూతనంగా ఏర్పాటైన ఈ ప్రాంతానికి జనరల్ మేనేజర్ కార్యాలయం నిర్మాణా లుపూర్తి చేసుకొని సిద్ధంగా ఉందని, త్వరలోనే ఈ కార్యాలయాన్ని సింగరేణి సిఎండి బలరాం నాయక్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, బొగ్గు గనుల శాఖ మంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని జిఎం తెలిపారు. అదేవిధంగా కిష్టారం గ్రామ సమీపంలో జనరల్ మేనేజర్ , జేవిఆర్, కిష్టారం, ప్రాజెక్ట్ అధికారుల కు నిర్మించిన నివాస గృహాలను, వివిధ శాఖల అధికారుల నివాస గృహాలను జిఎం కార్యాలయం తో పాటు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు జియం శ్రీనివాస్ తెలిపారు. జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రారంభోత్సవం చేసి పూర్తిస్థాయిలో వినియోగంలోకి వస్తే ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వివిధ కార్మిక సంఘాలు, కార్మికులుకు, ఉద్యోగులకు, ఈ ప్రాంత ప్రజానీకానికి జిఎం కార్యాలయం ద్వారా ఎన్నో పనులు సకాలంలో చేసుకోటానికి వీలు పడుతుంది. అదేవిధంగాఈ ప్రాంతంలోని ప్రత్యక్షంగా పరోక్షంగా దాదాపు 500 మందికి పైగా నిరుద్యోగులైన యువకులకుఉపాధి అవకాశాలు కలిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులు అన్నిటిలో కెల్లా అత్యధిక ఆదాయాలు ప్రతి యాట సత్తుపల్లి ఏరియా బొగ్గు గల నుండి రూ2500 కోట్ల రూపాయలు అత్యధిక ఆదాయాలు సంస్థకు తెచ్చి పెడుతున్నాయి. తెలంగాణలోనే సింగరేణికి తలమానికంగా ఉన్న సత్తుపల్లి బొగ్గు గనులు భవిష్యత్తులో నే మరింత ప్రాచుర్యం పొందనున్నాయి.

# నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు...

**- గనుల శాఖ సహాయ సంచాలకులు దినేష్ కుమార్**

**కొత్తగూడెం, నవంబర్ 12 ప్రభాతవార్త:**



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ స్టోన్ క్రషర్ నియమావళి, 2025 ని స్టోన్ క్రషర్ యూనిట్ల వారికి తెలియచేయుటకు గనులు, భూగర్భ శాఖ, భద్రాద్రి కొత్తగూడెం కార్యాలయములో క్వారీ,క్రషర్ యజమానులతో సమావేశము నిర్వహించడం జరిగినది. ఈ సమావేశములో ప్రస్తావించిన కొన్ని ముఖ్యమైన నిబంధనలు తప్పకుండా పాటించాలని లేనిచో తగు చర్యలు తప్పవని భద్రాద్రి కొత్తగూడెం గనులు, భూగర్భ శాఖ సహాయ సంచాలకులు జి దినేష్ కుమార్ హెచ్చరించారు. ప్రతి స్టోన్ క్రషర్ యూనిట్ దారుడు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు (రిజిస్ట్రేషన్) చేసుకోవాలి, దానికి ఫీజు: 50,000 ఒకసారి మాత్రమే చెల్లించవలెను అన్నారు. ఇప్పటికే మినరల్ డీలర్ లైసెన్స్ కలిగి ఉన్న యూనిట్లు వాటి గడువు ముగిసే వరకు చెల్లుబాటు అవుతాయని చెప్పారు. స్టోన్ క్రషర్ యజమాని, ప్రభుత్వ అనుమతి ఉన్న క్వారీ లీజుల దగ్గర మాత్రమే ముడి సరుకు (ఖనిజము) ను కొనుగోలు చేయాలి లేనిచో చర్యలు తప్పవని తెలపడం జరిగినది. అంతేకాకుండా ప్రతి క్రషర్ యూనిట్ వద్ద సీసీటీవీ, ఏఎన్పిఆర్ కెమెరాలు ఏర్పాటు చేయాలని, కెమెరా వ్యవస్థ, పవర్ బ్యాకప్, మెయింటెనెన్స్ మొదలైన పూర్తి బాధ్యత క్రషర్ యజమానిదే అని, కెమెరా ద్వారా రికార్డ్ అయ్యే వాహన నంబర్లు వేబ్రిడ్జ్ మరియు పర్మిట్ సిస్టమ్‌తో అనుసంధానం అవుతాయని, కెమెరా లైవ్ ఫీడ్, సంబంధిత గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గారి కార్యాలయానికి అందుబాటులో ఉంటాయి. కాబట్టి పూర్తీ పర్యవేక్షణ ఉంటుందని తెలపడం జరిగినది. తదుపరి ప్రతి స్టోన్ క్రషర్ యూనిట్ వద్ద సొంత వేబ్రిడ్జ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలుపుతూ, రాయి తూకం వివరాలు ఆటోమేటిక్‌గా కంప్యూటర్ సిస్టమ్‌లో రికార్డ్ అవ్వాలి అది గనుల శాఖ వెబ్ పోర్టల్‌తో అనుసంధానం అవుతుంది దాని వల్ల ఖనిజ వివరాలు, వాహన నంబర్లు, ట్రాన్సిట్ పర్మిట్ నంబర్లు ఆటోమేటిక్ గా నమోదు అవుతాయి. కావున ఇకపై క్వారీ, క్రషర్ యజమానులు పూర్తీ స్థాయి నియమ నిబద్ధతతో పనిచేయాలనిలేనిచో ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోమని తెలపడం జరిగినది. క్వారీ, క్రషర్ ల యందు తిరిగే ప్రతి వాహనం గనుల శాఖ పోర్టల్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని, రిజిస్టర్ అయిన వాహనం లోనే ఖనిజ రవాణా చేయాలనీ లేనిచో తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపై విద్యుత్ వినియోగాన్ని ఆధారంగా తీసుకొని, ఖనిజ వినియోగం అంచనా వేయబడుతుందని అవకతవకలు కాకుండా రాష్ట్ర స్థాయి యంత్రాగం పకడ్బందీగా ప్రణాళిక సిద్దం చేస్తుందన్నారు. అధికారులు స్టోన్ క్రషర్ యూనిట్ ను ఎప్పుడైనా సందర్శించి రికార్డులు, రిటర్నులు, విద్యుత్ వినియోగం, వేబ్రిడ్జ్ డేటా ను పరిశీలించవచ్చు.అధికారుల తనిఖీ సమయంలో యూనిట్ వద్ద ఉన్న నిల్వ గల ముడి ఖనిజం పై సీనరేజు ఫీజు చెల్లింపు ఆధారాలు చూపాలి.సీనరేజు ఫీజు చెల్లింపు చూపకపోతే, సీనరేజు ఫీజుతో పాటు 5 రెట్లు జరిమానా విధించబడుతుందని తెలియచేయడం జరిగినది.



# ఆత్మవిశ్వాసం.... ఆమెకు కొండంత బలం

**- చంద్రుగొండ "చిట్టెమ్మ"**

**@ బైక్ మొబైల్ వ్యాపారం**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 12:**





ఆత్మవిశ్వాసం ఆమెకు కొండంత బలం". అంటే తనపై తనకు గల నమ్మకమే ఆమె ప్రధాన బలం అని అర్థం. ఆత్మవిశ్వాసం ఉండాలే గానీ.. దేన్నైనా సాధించగలమన్న నమ్మకం వస్తుంది. వ్యక్తిగత విషయాల్లో అయినా.. వృత్తిలో అయినా ఆత్మవిశ్వాసంతో తీసుకునే నిర్ణయాలు, చేసే పనుల్లో మంచి ఫలితాలు వస్తాయి. ఇందుకు చక్కటి ఉదాహరణ చంద్రుగొండ మండలానికి చెందిన మహిళ చిట్టెమ్మ జీవన పయనం. నిరుపేద కుటుంబానికి చెందిన ఈమె బైక్ నడుపుకుంటూ మొబైల్ వ్యాపారంతో కుటుంబ జీవనం సాగిస్తోంది. చంద్రుగొండ నుంచి జూలూరుపాడు మండలంలోని పలు మారు మూల గ్రామాలకు బైక్ పై తిరుగుతూ వ్యాపారం చేయటంలో ఆమె నేర్పరి. మోపెడ్ వాహనానికి వెనక రెండు చక్రాలతో జాలీతో కూడిన చిన్న ట్రాలీని ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకుంది. ఆమె పేద కుటుంబానికి చెందిన మహిళ కావడంతో, పల్లెల్లో నిరుపేద కుటుంబాలకు అవసరమైన చిన్న చిన్న నిత్యవసర వస్తువులను అమ్మకానికి వ్యాపారంగా ఎంచుకుంది. ఆడపిల్లల బొట్టు బిళ్ళలు, చెవుల పిన్నులు మొదలుకొని సబ్బు పెట్టెలు, రిబ్బన్లు, గోళ్ళ రంగులు, కాటుకలు, స్టీలు గరిటెలు, ప్లాస్టిక్ మగ్గులు, పోపు డబ్బాలు వంటి చాలా రకాల చిన్నచిన్న వస్తువులు ఈమె బండి వద్ద అందుబాటులో ఉంటాయి. 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న చంద్రుగొండ నుంచి తెల్లవారే సమయానికి జూలూరుపాడు మండలంలోని ఏదో ఒక మారుమూల పల్లెకు ప్రతి రోజూ ఆమె చేరుకుంటుంది. తన చిరు వ్యాపారానికి అనుకూలంగా ప్రత్యేకంగా తయారు చేసుకున్న మూడు చక్రాల వాహనాన్ని ఆమె స్వయంగా నడుపుకుంటూ జీవన ప్రయాణాన్ని ధైర్యంగా సాగిస్తోంది. ఆమె వాహనానికి ఏర్పాటు చేసుకున్న డిజిటల్ మినీ మైక్ తో పల్లెలో వ్యాపార ప్రచార సాధనంగా వినియోగిస్తుంది. జూలూరుపాడు ప్రాంతంలో ఆమె బుధవారం ఉదయం కనిపించడంతో "ప్రభాతవార్త" పలకరించింది. తనది పేద కుటుంబం అని, చాలాకాలంగా గ్రామాల్లో తిరుగుతూ ఇలా చిన్న వ్యాపారం చేసుకుంటూ కష్టంగానే జీవనం సాగిస్తున్నట్లు తెలిపింది. తన వ్యాపారానికి ప్రభుత్వం ఆర్థికంగా సాయం అందిస్తే జీవనోపాధి మరింత మెరుగు పడే అవకాశం ఉందని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. ఏది ఏమైనా స్వయంగా మోపెడ్ వాహనాన్ని నడుపుకుంటూ చిరు వ్యాపారంతో ఆత్మస్థైర్యంతో జీవనోపాధి మార్గాన్ని మహిళ "చిట్టెమ్మ" ఎంచుకొని ధైర్యంగా పయనించడం ఆమె ధృఢ సంకల్పానికి నిదర్శనం.

# "నవ" గ్రూప్ కృషి ప్రశంసనీయం...

**- సురక్షిత మంచినీటి కేంద్రం ప్రారంభించిన డిఎం అండ్ హెచ్‌ఓ తుకారాం...**

**పాల్వంచ టౌన్, నవంబర్ 12 ప్రభాతవార్త:**

ఇప్పటిదాక పనిచేసిన వేరే జిల్లాలలో ఏ కార్పొరేట్ సంస్థ ప్రభుత్వ వైద్య కేంద్రంకు ఇలాంటి మంచి కార్యక్రమములు చేయడం చూడలేదని "నవ" గ్రూప్ కృషిని డిఎం అండ్ హెచ్‌ఓ తుకారాం రాథోడ్ కొనియాడారు. నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్, పాల్వంచ తన సామాజిక కార్యక్రమాలలో భాగంగా పట్టణ ఆరోగ్య కేంద్రం శేఖర బంజర్ నందు సురక్షిత మంచినీటి కేంద్రం, సబ్మెర్సీబుల్ మోటార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ తుకారాం రాథోడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కృష్ణకుమారి మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా నీటి సదుపాయాలు లేక వైద్య కేంద్రంకు విచ్చేసినటువంటి రోగులు అనేక ఇబ్బందులు పడ్డారని, ఆ విషయం నవ లిమిటెడ్ ఖియాజమాన్యం దృష్టికి తీసుకొని వెళ్లగా సత్వరమే సురక్షిత మంచినీటి కేంద్రాన్ని ఏర్పాటు చేశారని అలాగే ఈ సురక్షిత మంచినీటితో రోగాలు చాలా వరకు నివారణ అవుతాయాని తెలిపారు. ఈ కార్యక్రమనికి నవ లిమిటెడ్ జనరల్ మేనేజర్. సి. యస్. ఆర్ ఎమ్ జి ఎమ్ ప్రసాద్, ప్రతినిధి డి జి యం శ్రీనివాస రెడ్డి, శేఖర బంజర గ్రామ పెద్ద బాలు నాయక్, కిషోర్, గాంధీనగర్ గ్రామ పెద్దలు రాము, లాలు, శంకర్, కిషన్, సి యస్ ఆర్ సిబ్బంది రాజేష్, వెంకన్న, బాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






# ఈనెల 22న ఐఏఎల్ ఆధ్వర్యంలో ఏఐబిఇ నమూనా పరీక్ష

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:**

న్యాయవాదుల అర్హత కోసం త్వరలో జరగనున్న అఖిల భారత బార్ ఎగ్జామ్ (ఏఐబిఈ) లో ఉత్తీర్ణులు అవటానికి సాధనలో భాగంగా నమూనా పరీక్ష ను ఈనెల 22వ తేదీన మానీర్ కాలేజ్ అప్ లా నందు నిర్వహించబడుతుందని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ (ఐఏఎల్) ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్, ఒరుగంటి శేషగిరిరావులు తెలియజేశారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణంలో ఏఐబిఈ మాక్ టెస్ట్ ఎన్రోల్మెంట్ కోసం ఆన్లైన్ లింకును వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా న్యాయవాద వృత్తులోకి ప్రవేశించిన వారు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయాలంటే ఏఐబిఈ పరీక్ష ఉత్తీర్ణులవటం తప్పనిసరి అన్నారు . అందుకోసం ఆల్ ఇండియా బార్ అసోసియేషన్ వారు ప్రతి సంవత్సరంలో రెండుసార్లు ఏఐబిఈ పరీక్ష నిర్వహిస్తారన్నారు. న్యాయవాద పట్టా పొందినవారు రెండు సంవత్సరాల లోపు ఉత్తీర్ణుల అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అత్యంత కఠినంగా ఉండే ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అవ్వాలంటే కష్టతరమన్నారు. దీన్ని సులభతరం చేయడానికి



నమూనా పరీక్షను ఖమ్మం జిల్లా కేంద్రంలోని మానేరు కాలేజ్ ఆఫ్ లా నందు ఈనెల 22వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వహించబడుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు ఆన్లైన్ వెబ్సైట్ తోపాటు ముమ్మడి సతీష్ 9100999344, ఎండి పర్వేజ్ 9700683404, రేగళ్ల రాకేష్ 9959913729, యు తదితరులకు ఫోన్లు ద్వారా నమోదు చేసుకోవచ్చున్నారు. పరీక్ష రాయదలచిన వారు ఉదయం 10 గంటల వరకు నేరుగా కళాశాలకు వచ్చి నమోదు కూడా చేసుకోవచ్చు అన్నారు.




# మొక్కజొన్న సాగు చేసే రైతులు.. ఆర్గనైజర్ ద్వారా అగ్రిమెంట్ తప్పనిసరి తీసుకోవాలి

**- నాలుగు గ్రామాల రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వర్లు**

**రఘునాధపాలెం నవంబర్ 12 ప్రభాతవార్త:**

మొక్కజొన్న సాగు చేసేటటువంటి రైతులు తప్పనిసరిగా విత్తనకంపెనీ ఆర్గనైజర్ ద్వారా అగ్రిమెంట్ తీసుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వర్లు రైతులకు సూచించారు. రఘునాధపాలెం మండలంలోని రాములు తండా, రామ్ క్యా తండా, చెరువు కొమ్ము తండా మరియు మంచుకొండ గ్రామాల్లో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, కొంగర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విత్తన మొక్కజొన్న సాగు చేసేటటువంటి రైతులకు అవగాహన కార్యక్రమాలు కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా ఏడిఏ మాట్లాడుతూ... విత్తన మొక్కజొన్న సాగు విత్తన చట్ట పరిధిలో లేనందున రైతులు ఈ దిగువ తెలుపబడిన సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు.దీనిలో భాగంగా విత్తన మొక్కజొన్న సాగు చేసే రైతులు, ఎవరైతే సీడ్ ఆర్గనైజర్లు ఉన్నారో వారికి విత్తన కంపెనీ ద్వారా అగ్రిమెంట్ ఉందా లేదా అని మొదటగా నిర్ధారించుకొని, ఏ విత్తన కంపెనీ యొక్క అగ్రిమెంట్ ద్వారా విత్తనాలు ఇస్తున్నారో విత్తన మొక్కజొన్న సాగు చేసే రైతులు తెలుసుకొని తప్పనిసరిగా ఆర్గనైజర్లు (కంపెనీ ప్రతినిధుల) నుంచి అగ్రిమెంట్ ద్వారా మాత్రమే సాగు చేయాలని రైతులకు సూచించడం జరిగింది.




ఎటువంటిఅగ్రిమెంట్ లేకుండా ఏజెంట్లు మాటలు నమ్మి విత్తన మొక్కజొన్న సాగుచేస్తే నష్టపోయే అవకాశాలు ఉన్నాయని తెలియజేశారు. రైతులను ఆకట్టుకునేందుకు ముందుగా ఎకరానికి కొంత నగదును ముట్ట చెప్పి పంట పండిన తర్వాత డబ్బులు ఇవ్వకుండా మోసాలు చేయడం జరుగుతున్నాయని కావున రైతులు తప్పనిసరిగా అగ్రిమెంట్ కుదుర్చుకొని సాగు చేయవలసిందిగా సూచించడం జరిగింది. అదేవిధంగా రైతులు విత్తన సాగు చేసేటటువంటి సమయంలో కంపెనీ శాస్త్రవేత్తలు క్షేత్రాలను సందర్శించి సాంకేతిక సలహాలు, డిటేసలింగ్ వంటి వాటి గురించి రైతులకు సలహాలు ఇచ్చేలా ఏజెంట్లు వ్యవహరించాలని సూచించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి మరియు వ్యవసాయ విస్తరణా అధికారులు శిరణమయ్, వేద వ్యాసస్, ప్రతిభ, శ్రీకాంత్ మరియు వివిధ గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

# ఖమ్మం వ్యవసాయ మార్కెట్ని తనిఖీ చేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ సంచాలకులు లక్ష్మీబాయి

**ఖమ్మం నవంబర్ 12 గాంధీచౌక్ (ప్రభాతవార్త) :**

బుధవారం నాడు ఖమ్మం, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ ని తెలంగాణ రాష్ట్ర మార్కెటింగ్ సంచాలకులు లక్ష్మీ్మబాయి తనిఖీ చేసినారు. అందులో భాగంగా మద్దులపల్లి పరిధిలోని సాయి బాలాజీ జిన్నింగ్ మిల్, తల్లంపాడులోని జి.ఆర్.జి మిల్లు, పొన్నెకల్లు వద్ద సిసిఐ కి పత్తి విక్రయానికి వచ్చిన పత్తి రైతులతో మాట్లాడి క్రయ,విక్రయాలు సమయంలో ఎదురవుతున్న సమస్యల గురించి చర్చించి జిన్నింగ్ మిల్లులోని రికార్డులు పరిశీలించారు. సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు సజావుగా జరిగే టట్టుగా పత్తి రైతుల కి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని మార్కెటింగ్ అధికారి ఎంఏ ఆలీ, సిసిఐ బయ్యర్ వరప్రసాదని, మరియు మార్కెటింగ్ సిబ్బంది అప్రమత్తంగా




ఉండాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ఉపసంచాలకులు పురం రవికుమార్, జాయింట్ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ మరియు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.



# మహారాష్ట్ర వాసిని కుటుంబ సభ్యుల దరి చేర్చిన “అన్నం”

**ఖమ్మం అర్బన్, నవంబర్12 (ప్రభాతవార్త):** మహారాష్ట్ర వాసిని అన్ని తానై సేవలు అందించి కుటుంబ సభ్యుల దరి చేర్చి వారి ఆనందం లో బాగాస్వామ్యం అయ్యారు అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు. వివరలలోకి వెళితేగత నెల 12 వ తేదీన ఖమ్మం పట్టణం 2టౌన్ పరిధిలో ఒక 20 సంవత్సరాల మతి స్థిమితం లేని యువకుడు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంటే 2టౌన్ పోలీసులు చేరదీసి అన్నం సేవా ఫౌండేషన్ కు అప్పగించారు. ఆ యువకుడిని వైద్యం చేయించగా కోలుకొని తన పేరు శివం పాటిల్ అని, తను మహారాష్ట్ర వాసిని అని ఊరి పేరు నింబోర్ ఖుర్ద్ అని, జల్గావ్ జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం అని తన కుటుంబ వివరాలు, ఫోన్ నెంబర్ తెలుపగా అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు ఖమ్మం వచ్చి ఆ యువకుడిని తీసుకెళ్ళడానికి ఆర్థిక స్థోమత లేనందున అన్నం ఫౌండేషన్ సభ్యులు బుధవారం అతనినీ



కుటుంబ సభ్యులకు అప్పగించారు. కనిపించకుండా పోయిన వ్యక్తిని తిరిగి చూసేసరికి వారి ఆనందానికి గురయ్యారు.

# పోగొట్టుకున్న 30 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత

**- ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 2938 మొబైల్ ఫోన్లను రికవరీ**

**- వివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**




పోగొట్టుకున్న 30 మొబైల్ ఫోన్లను (దిని।ఖి) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ బి. రామాన్నుజ తెలిపారు.పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను బాధితులు దిని।ఖి పోర్టల్ ద్వారా ఫిర్యాదు చెయ్యాలని లేకుంటే గుర్తు తెలియని వ్యక్తులు మీ ఫోన్ ద్వారా క్రైమ్ లో పాల్గొన్నట్లయితే ఫోను యజమాని కి ఇబ్బంది కలుగుతుంది,దిని।ఖి పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ... సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు ఎనిమిది లక్షల విలువ గల 30 ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు.ఒక్కొక్క మొబైల్ ఫోన్ యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే మొబైల్ ఫోన్లు7998 పోగొట్టుకున్నట్లు దిని।ఖి పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 2938 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు.ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న...నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు.సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ ఇన్చార్జి హేమనాథ్ , టెక్నికల్ బృందాన్ని ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ అభినందించారు.



# క్రీడా పట్టుదలతో విజయ శిఖరాలు అధిరోహించాలి

**- మణుగూరు ఏరియా ఇంచార్జ్ జీఎం డి. వెంకట రామారావు**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 12:





పట్టుదలతో క్రీడా కారులు విజయశిఖరాలు అధిరోహించాలని మణుగూరు ఏరియా ఇంచార్జ్ జీఎం డి. వెంకట రామారావు అన్నారు. బుధవారం సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా డబ్ల్యూ పీ ఎస్ అండ్ జీ ఏ విభాగం ఆధ్వర్యంలో 202526 సంవత్సరానికి గాను నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు పి.వి కాలనీ భద్రాద్రి స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి మణుగూరు ఏరియా ఇన్‌ఛార్జ్ డి. వెంకట రామారావు ముఖ్య అతిథిగా హాజరై, క్రీడా పతకాన్ని ఆవిష్కరించి, టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సభకు డిజిఎం (పర్సనల్) ఎస్. రమేశ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ జనరల్ మేనేజర్ డి. వెంకట రామారావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయి. క్రీడల్లో ప్రతిభ చూపే క్రీడాకారులు రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతారు. ఆ స్థాయిలో నిలవాలంటే నిరంతర సాధన, పట్టుదల, ఆత్మవిశ్వాసం అవసరం. క్రీడాస్ఫూర్తితో పోటీలు ఆడితే తప్పక విజయాన్ని సాధించవచ్చు అని తెలిపారు. అలాగే సంస్థ తరఫున ఉద్యోగ క్రీడాకారుల ఉత్సాహానికి తగిన ప్రోత్సాహం ఎల్లప్పుడూ అందించబడుతుందని ఆయన హామీ ఇచ్చారు. సింగరేణి ఉద్యోగ క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయిలో కూడా ప్రతిభను ప్రదర్శించి సింగరేణి కీర్తిని మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. సభ కార్యక్రమం అనంతరం ముఖ్య అతిధితో క్రీడాకారుల పరిచయ కార్యక్రమం జరిగిన తరువాత ఫుట్ బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ పోటీల్లో సింగరేణి వ్యాప్తంగా వివిధ ఏరియాల నుండి అనేకమంది ఉద్యోగ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ నెల 13న (గురువారం) జరగనున్న ఫైనల్ మ్యాచ్ అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ శ్రీ ఆర్. శ్రీనివాస్ గారు,ఎస్ వో టూ జీ ఎం బి. శ్రీనివాస చారి, డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్, గుర్తింపు సంఘం ఏఐటియూసి నాయకులు మేకల ఈశ్వర్, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు, సిఎంఓఏఐ ప్రతినిధి పి. రమేశ్, ఓసి 2 సంక్షేమ అధికారి శ్రీ వంశీ కృష్ణ వివిధ విభాగాల అధికారులు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ కార్పొరేట్ పాసినేట్, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అండ్ స్పోర్ట్స్ సూపర్ వైజర్ జాన్ వెస్లీ, అశోక్, శ్రీనివాస్, రమేశ్, కొ ఆర్డినేటర్ సిహెచ్. వెంకటేశ్వర్లు, ఉద్యోగ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.




# కార్యకర్తలే పార్టీకి బలం

**- మణుగూరు కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం**


మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 12:



మండల స్థాయి కార్యకర్తలు, నాయకులే కాంగ్రెస్ పార్టీకి బాలమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అయన బుధవారం మణుగూరు ప్రజా భవన్, ఎ మ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన సమితిసింగారం పంచాయితీ ముఖ్య నాయకులు, కార్యకర్తల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండల స్థాయి నాయకులు, కార్యకర్తల కృషి వల్లే పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగిరిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో నాయకులు ఎన్ని కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసినా ధైర్యం, ఆత్మ విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు ఆపదలో ఉంటే ఎప్పుడైనా తాను అండగా ఉంటానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలు నిధులు ఖర్చు చేస్తోందన్నారు. ఎటువంటి సమస్య ఉన్న నేరుగా నా దగ్గరకు వచ్చి మాట్లాడి సమస్యను పరిష్కరించుకునే హక్కు మీకుంది అని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు. అందరూ ఒకే కుటుంబంగా కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్ట పడాలన్నారు. ఈ ఎన్నికల్లో కష్టపడ్డ నాయకులు కార్యకర్తలకు గుర్తింపు తెస్తుంది. వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపీటీసీగా, జడ్పిటిసిగా పోటీచేసే మీ అందరి కోసం నేను పని చేస్తాను అని అన్నారు. ఈ సమావేశం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, కాటబోయిన నాగేశ్వరరావు, సౌజన్య, బి. సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

అశ్వాపురం, ప్రభాతవార్త,నవంబర్ 12:




దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని గొందిగూడెం ఆశ్రమ పాఠశాలలో మండల అధ్యక్షుడు క్రాంతి కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి పి కృష్ణయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలోని ఉపాధ్యాయల సర్వీస్ రూల్స్, బదిలీలు, ప్రమోషన్లు, అఫ్ గ్రెడేషన్, పీఎఫ్ అకౌంట్లు కేటాయించడం తదితరు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 24న ఐటీడీఏ జిల్లా కలెక్టర్, వచ్చే నెల 12న కమిషనర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడుతామని అన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించాలి

**- సీపీఎం కార్యదర్శి దండి రాములు**

అశ్వాపురం, ప్రభాతవార్త నవంబర్ 12:



మల్లెలమడుగు గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులు, ప్రజా ప్రతినిధుల ను సిపిఎం పార్టీ మల్లెలమడుగు గ్రామ కార్యదర్శి దండి రాములు డిమాండ్ చేశారు. మూడు నెలల క్రితం మల్లెల మడుగు గ్రామ పంచాయతీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పార్టీ బృందం సర్వే నిర్వహించి నివేదికలను సంబంధిత అధికారులకు ఇచ్చి సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్ళామని కానీ ఇంతవరకు ఎక్కడ కూడా ప్రజా సమస్యలను పరిష్కరించిన దాఖలాలు లేవన్నారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# యువతా..మేలుకో

**- డ్రగ్స్‌కు బానిస కాకు: అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి**

**అశ్వాపురం, ప్రభాతవార్త నవంబర్ 12:** మండల పరిధిలో గల




గొందిగూడెం గ్రామంలో మణుగూరు సబ్ డివిజన్,అశ్వాపురం పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చైతన్యం పై డ్రగ్స్ యుద్ధం కార్యక్రమంలో భాగంగా కళాజాత ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన గ్రామస్తులకు డ్రగ్స్ పై స్థానిక సిఐ జి అశోక్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి ప్రశాంతంగా ఉన్న జీవితాల్లో చిచ్చు పెడుతుందని,వారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తుందని ప్రజలెవ్వరూ ముఖ్యంగా యువత ఈ డ్రగ్స్ కు బానిస కావద్దని,భవిష్యత్తుని ప్రశ్నార్ధకం చేసుకోవద్దని పిలుపునిచ్చారు.



# జూబ్లీ ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకం

**- అన్నింటా చివరకు గెలిచేది న్యాయమే**

**- పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 12:



ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ రౌడీ మూకలను, గుండాలను నమ్ముకొని ఎన్నికలకు పోయి.అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, ఎన్ని అల్లర్లు, అరాచకాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని పినపాక మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ కాంతారావు అన్నారు. అయన బుధవారం మణుగూరు పట్టణం లోని మోనిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఓటమి భయంతో ముస్లిం మైనారిటీ ఓటర్లను ఆకట్టుకునేందుకే మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చారని ఆరోపించారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో హైదరాబాద్ లోకి పెద్ద పెద్ద కంపెనీలు, మున్సిపాలిటీలో అవార్డులు వచ్చాయని, కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల పాలనలో కనీసం చెత్త ఎత్తే పరిస్థితి కూడా లేదని ప్రజా పాలన వ్యవస్థ కుప్పకూలిపోయిందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ తోపాటు, పోలీస్ శాఖ పూర్తిగా విఫలమైందన్నారు. పోలింగ్ సరళి వన్ సైడ్ నడుస్తుంటే అల్లరి మూకలు బూతుల వద్ద భయభ్రాంతులకు గురి చేశారన్నారు. ప్రశ్నిస్తే దాడులు చేయడం ఇదెక్కడి ప్రజాస్వామ్యం అన్నారు. అధికార పార్టీ నాయకులు దొంగ ఓట్లు వేస్తున్నారని తమ నాయకులు ఫిర్యాదు చేసిన ఎన్నికల పట్టించుకోలేదని రేగ ఆరోపించారు. కాంగ్రెస్, బిజెపి, ఎంఐఎం అన్ని పార్టీలు కలిసి మహిళపై, తమ నాయకుల పై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఎవరు ఎన్ని కుతంత్రాలు చేసినా చివరకు న్యాయమే గెలుస్తుందన్నారు. కెసిఆర్ నాయకత్వం కోసం యావత్ తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదని, మూడవసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ రావడం ఖాయం అన్నారు. కార్యకర్తలు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని తెలంగాణలో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుర్రి 6నాగేశ్వరరావు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, ముత్యం బాబు, యాదగిరి గౌడ్, ముద్దంగుల కృష్ణ పాల్గొన్నారు.

# పీఈటీ పోస్టులను అప్ డేట్ చేయాలి

**- టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు భూక్య వెంకట్ రామ్**

**ఇల్లందు రూరల్, నవంబర్, 12 ప్రభాతవార్త :**

పి ఈ టి పోస్టులను అప్ డేట్ చేయాలని టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు భూక్య వెంకట్ రామ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బొజ్జాయి గూడెం లోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సి ఆర్ టి యు ఉపాధ్యాయులు, డైలీ వెజ్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిట్ పిఈటి పోస్టులను వెంటనే అప్ డేట్ చేయాలని, పదోన్నతులు ఇవ్వాలని, గిరిజన సంక్షేమ శాఖలో సి ఆర్ టి లు వెట్టిచాకిరికి గురవుతున్నారని వారి సర్వీసును రెగ్యులర్ చేయాలని, మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, డైలీ వెజ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని, విద్యా శాఖలో ఉన్న విధంగా గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, వసతిగృహాలను ఆశ్రమ పాఠశాలలుగా మార్చాలని, విద్యార్థుల సంఖ్య ఆధారంగా పోస్టులు మంజూరు చేయాలని,



గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు ప్రమోషన్ వర్తింపచేయాలని, అకాడమీ విధానం అమలు చేయాలని, సర్వీసు రూల్స్ అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు అన్ని రకాల గ్రాంట్లు మంజూరు చేయాలని, నాన్ బోర్డర్స్ విద్యార్థులకు యూనిఫామ్స్, నోట్ పుస్తకాలు ఇవ్వాలని, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సర్వేశ్వరరావు, డి బి కే పూర్ణిమ, రాములు, కోటేశ్వరరావు, విజయనిర్మల, రాజరత్నం, ఎం వెంకటేశ్వర్లు, కె వెంకటేశ్వర్లు, చంద్రయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖలోని పండిట్స్, పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలి

**- సిఆర్టిలను, డైలీ వేజెస్ వర్కర్లను రెగ్యులరైజ్ చేసి టైం స్కేల్ మంజూరు చేయాలి**

**- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్**

**టేకులపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్)రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల, విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై తీసుకున్న మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మొదటి దశ పోరాట కార్యక్రమంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,సిఆర్టిలు మరియు డైలీ వేజెస్ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ప్లెక్సీ,కరపత్రాలు, ప్లకార్డులు చేత పట్టుకొని నినాదాలు చేస్తూ నిరసన తెలుపడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ యాజమాన్యంలో కూడా పండిట్,పీఈటి పోస్టులు లేవని,అన్ని యాజమాన్యాలలోని పండిట్స్,పిఈటి పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇచ్చారని,కేవలం గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో మాత్రమే పండిట్,పిఈటి పోస్టులు కొనసాగుతున్నాయని, వెంటనే వాటిని అప్గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు ఇవ్వాలని,గత 25 సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ శాఖలో సిఆర్టిలు వెట్టిచాకిరికి గురవుతూ వారి జీవితాన్ని గిరిజన సంక్షేమ శాఖకు అంకితం చేసి పనిచేస్తున్నారని,వారి సర్వీస్ ను వెంటనే రెగ్యులరైజ్ చేసి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,30 సంవత్సరాలుగా డైలీ వేజెస్ వర్కర్లు చాలీచాలని వేతనంతో పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి యొక్క వేతనాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నదని,అటువంటి ప్రయత్నాలను విరమించుకొని వారి సర్వీసును రెగ్యులరైజ్ చేసి వారికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, విద్యాశాఖలో మాదిరిగానే గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు పాటర్న్ ప్రకారం రెగ్యులర్ పోస్టులను




మంజూరు చేయాలని,అన్ని వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేసి పదవ తరగతి వరకు ఉన్నతీకరించాలని,అన్ని ఆశ్రమ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా,సెక్షన్ల ఆధారంగా పోస్టులను మంజూరు చేయాలని, అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని,317 జీవో అప్పీల్స్ అన్నింటిని పరిశీలించి, పరిష్కరించి వారికి న్యాయం చేయాలని, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు కామన్ సర్వీస్ రూల్స్ ను రూపొందించి గ్రేడ్ వన్ హెచ్డబ్ల్యూఓ ,ఏటిడిఓ,డిటిడిఓ,డిడిలుగా ప్రమోషన్లలో అవకాశం కల్పించాలని,అన్ని జిల్లాలలో ఒకే విధమైన పరిపాలన,పర్యవేక్షణ అకాడమిక్ విధానం అమలు చేయాలని,గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలకు, ఆశ్రమ ఉన్నత పాఠశాలకు సర్వీస్ పర్సన్లను నియమించాలని, అన్ని ఆశ్రమ పాఠశాలలకు ప్రత్యేక హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను మంజూరు చేయాలని,జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల వలె అన్ని ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు అన్ని రకాల గ్రాంట్లు మంజూరు చేయాలని,సిఆర్టిలకు,డైలీ వేజెస్ వర్కర్లకు ప్రతినెల ఒకటవ తేదీనే జీతాలు చెల్లించాలని,డైట్ బిల్లులు ఏ నెలకానెల విడుదల చేయాలని, గురుకులాల మాదిరిగానే తక్షణ అవసరాలకు ఖర్చు చేసుకొనుటకు కొంత రివాల్వింగ్ ఫండ్ ను ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలని, నాన్ బోర్డర్స్ విద్యార్థులకు యూనిఫామ్స్,నోట్ పుస్తకాలు ఇవ్వాలని,అన్ని ఆశ్రమ పాఠశాలలకు వర్క్ లోడ్ ప్రకారం క్లాస్ ఫోర్త్ ఉద్యోగాలను మంజూరు చేయాలని,ప్రత్యేక టిఆర్టిని నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన ప్రదర్శనలో టేకులపల్లి మండల ప్రధాన కార్యదర్శి పి.సమ్మయ్య ప్రధానోపాధ్యాయులు డి.జగన్ ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు టి.రామారావు,బుగ్గ వెంకటేశ్వర్లు, బి.వాల్యా, ఏ.కిషన్, ఎం.శ్రీనివాస్. జి.నందా, బి.కస్నా నాయక్, బి.వీరన్న, ఎం.రాంబాబు, కె. రమేష్, డి.శ్రీవాణి, జి.బిచ్యా, కృష్ణ గోపాల్ వర్కర్లు సరిత, సమ్మక్క, ద్వాలి, సీత, ముత్తమ్మ పాల్గొన్నారు.

# పేదవారి సొంతింటి కల నెరవేరుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**టేకులపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త:**

టేకులపల్లి ఎంపీడీవో కార్యాలయం లో బుధవారం అ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.మండలంలోని స్పెషల్ ఆఫీసర్స్, పంచాయతీ కార్యదర్శులను, సంబంధిత అధికారులను ఒక్కొక్కరిగా ఇందిరమ్మ ఇళ్ళు పై ఆరా తీసి.ఇండ్ల నిర్మాణ దశలు,లబ్దిదారులకు బిల్లుల చెల్లింపులు, సాంకేతిక సమస్యలు వంటి పలు అంశాలపై చర్చించారు.లబ్దిదారులకు చేరువలో ఉండి బిల్లుల చెల్లింపుపై ఆధార్ అప్డేట్ లేకపోవటం వంటి పలు సమస్యలను లబ్దిదారులకు వివరించి వాటిని పరిష్కరించే విధంగా చూడాలి.నిర్మాణ దశలు చేపట్టని ఇండ్లు త్వరగా ప్రారంభం అయ్యేలాగా అధికారులు చర్యలు చేపట్టాలి అన్నారు.పేదవాని సొంతింటి కల నెరవేరుస్తున్న ఏకైక ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం...రానున్న కొన్ని రోజుల్లో మరో 293 ఇండ్ల పట్టాలను త్వరలో లబ్దిదారులకు అందజేత నూతన సంవత్సరంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ళు అర్హులైన ప్రతీ పేదవానికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుంది, అధికారులు నిరక్ష్యం



వహిస్తే కఠిన చర్యలు తప్పవు అని అన్నారు.ఈ సంవత్సరం అకాల వర్షాలతో రైతుల యొక్క సమస్యలను దృష్టిలో ఉంచుకొని వారికీ నష్టం జరగకూడదు అనే ఉద్దేశంతో యుద్ధ ప్రాతిపధికన మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్క జొన్న క్వింటాకు 2400/ రూ, వరి క్వింటాకు 2389 రూ "మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుకోలు చేస్తుంది ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో మంజూరు అయిన నూతన ప్రహారీ గోడకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లీశ్వరి, తాసిల్దార్ వీరభద్రం,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, పి ఎ సి ఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్, సి ఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై రాజేందర్,ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్, మండలంలోని అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**

**ఇల్లందు, నవంబర్, 12 ప్రభాతవార్త :**



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతన్న ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. మంగళవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ యూరియా కొరత ఏర్పడి రైతుల పంటలు దిగుబడి కాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో తుఫాన్ కారణంగా అన్నదాతలు ఎంతో నష్టపోయారన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించినా కూడా ఫలితం లేకుండా పోయిందన్నారు. మొక్కజొన్న ఎక్కువగా పండిస్తున్న ఇల్లందు, మండలంలోని కొ మారారం, సుదిమల్ల, ముకుందాపురం, ర్లో పే డు సెంటర్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ 2400 లకే కొనుగోలు చేయాలన్నారు. వెంటనే ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని, ఉద్యమాలు నిర్వహిస్తున్న నాయకులపై పోలీసులు కేసు పెట్టడం హేయమైన చర్య అన్నారు. బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# ఉచిత నైపున్యాభి వృద్ధి తరగతులు ప్రారంభం

**ఇల్లందు అర్బన్, నవంబర్ 12, ప్రభాతవార్త:**



సింగరేణి సేవాసమితి ఇల్లందు ఏరియా ఆద్వర్యంలో వివిధరకాల శిక్షణల తరగతులను బుధవారం సేవా అధ్యక్షురాలు వి.రమ, ఇల్లందు ఏరియా జి.యం వి.కృష్ణయ్య ముఖ్య అతిధి గా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు వి.రమ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతీ, యువకులకు సింగరేణి సేవాసమితి చేపడుతున్న ఉపాధి అవకాశాలను అందరు సద్వినియోగం చేసుకోని స్వయం ఉపాది పొంది తమ కుటుంబాలను పోషించుకోవాలని అలాగే మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, స్వయం ఉపాధి కోసం సేవాసమితి అందిస్తున్న అవకాశాన్ని, వినియోగించుకోవాలని అన్నారు. అలాగే మూడు నెలలు నిర్వహించే శిక్షణలకు తప్పక అందరు హాజరు కావాలని, ఈ సంవత్సరం సేవాసమితి ద్వారా నాలుగు టైలరింగ్ కోర్సులు, ఒక్క మగ్గం కోర్స్ రెండు బ్యుటిషియన్ కోర్సు కొత్తగా కోయగూడెంలో కూడా టైలరింగ్ కోర్సు ఏర్పాటు చేయడం జరిగింది ద్వారా 175 మంది మహిళలకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జై కాలనీ బి13 కోటర్స్ లో ఈ తరగతులు ప్రారంభంచారు. ఈ కార్యక్రమమునకు డి.జి.యం.(పర్సనల్) అజ్మీర తుకారాం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వి.అజయ్, సేవా సెక్రెటరీ సులక్షణ, సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.



# శిధిలావస్థలో సరస్వతీ నిలయం

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త*

:మండల పరిధిలోని ముష్టిబండ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరుకుంది. సుమారు 50 ఏళ్ల పైన చరిత్ర కలిగిన ఈ పాఠశాల ఎంతోమంది విద్యార్థిని, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించింది. అటువంటి ఈ పాఠశాల నేడు దీన స్థితిలో ఉంది. ఈ పాఠశాల పరిస్థితిని పై అధికారులు, పాలకుల దృష్టికి వెళ్లిన చర్యలు మాత్రం చేపట్టలేదు. తరగతి గదులకు అమర్చిన దర్వాజాలు, ఎప్పుడు పడిపోతాయో తెలీదు.పాఠశాల ఆవరణ సిమెంటు పెచ్చులు లేచి గోతులు ఏర్పడ్డాయి. విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థులు తరగతి గదిలో భయం భయంగా గడుపుతున్నారు.పాలకులు మారిన పాఠశాల స్థితిగతులు మారటం లేదు. పాఠశాలలో 63 మంది విద్యార్థినీ, విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా 8 మంది ఉపాధ్యాయులు ఈ పాఠశాలలో పనిచేస్తున్నారు. ముష్టిబండ పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో 18 పాఠశాలలు ఉన్నాయి. సుమారు 50 ఏళ్ళ పైన చరిత్ర కలిగిన ఈ పాఠశాల ప్రస్తుతం శిధిలావస్థలో ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానం, పాఠశాలల అభివృద్ధిపై చిత్తశుద్ధితో పని



చేస్తామని చెప్పటమే కానీ క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదనేది ప్రజల ఆరోపణ. పాఠశాలల అభివృద్ధికి మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలలకు ఎంపిక చేసి అభివృద్ధి పరుస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ నేటి పాలకులు ఈ పాఠశాలపై దృష్టి సారించికపోవడం విచారకరం. 15 ఏళ్ల క్రితం పాఠశాలలో కొత్త నిర్మాణం చేపట్టిన అది మాత్రం ఏ కారణాల చేతనో సగం నిర్మాణం జరుపుకొని ఆగిపోయింది.ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ముష్టిబండ పాఠశాల నేటికీ అభివృద్ధికి నోచుకోలేదు. శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలను తొలగించి దీని స్థానంలో కొత్తగా నిర్మాణం చేపట్టాల్సిన ఆవశ్యకత తప్పనిసరిగా ఉంది. ఇప్పటికైనా విద్యార్థిని, విద్యార్థులను దృష్టిలో



ఉంచుకొని ప్రభుత్వం వెంటనే శిధిలావస్థలో ఉన్న పాఠశాలను తొలగించి కొత్త నిర్మాణం చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. ఉపేందర్ రెడ్డి**



పాఠశాల శిథిలావస్థ లో ఉందని ఎంఈఓ దృష్టికి తీసుకు వెళ్లానన్నారు. ఎంఈఓ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

**ఎంఈఓ కిసరలక్ష్మి.**



..సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని డిఈ వచ్చి పాఠశాలను పరిశీలించారని రిపోర్టు వచ్చిన వెంటనే శిథిలావస్థలో ఉన్న పాఠశాలను తొలగించడం జరుగుతుందని అలాగే కొత్త నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఎంఈఓ కె.లక్షి మ్మ తెలిపారు.

# పట్టణంలో స్థానికుల ఆందోళన-రోడ్డుపై బైఠాయించి నిరసన

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 12 ప్రభాతవార్త:*

పట్టణంలో రహదారి పనులు ప్రారంభమై ఏడాదిన్నర కావస్తున్నా పనులు పూర్తిచేయకుండా తాత్సారం చేస్తుండటంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈక్రమంలో బుధవారం అధికార యంత్రాంగం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రధానరహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో వాహనాలు భారీగా నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రజలు, వ్యాపారులతో మాట్లాడారు. రోడ్డుపై



అరకొరగా వాటరింగ్ చేస్తుంటేచుట్టుపక్కల దుకాణ దారులు, వాహన దారులు దుమ్ముతో నానా అవస్థలు పడాల్సి వస్తుందని వాపోయారు. ప్రజలు ఇన్ని ఇబ్బందులు పడుతున్నా పట్టించుకోవడంలేదని వారు ఆందోళన చేశారు.



ఈ విషయంపై డిఇఇ మాట్లాడుతూ ఆదివారం నాటికితారు రోడ్డు పోస్తామని చెప్పారని ఆ రోజు నాటికి తారు రోడ్డు పోయకుంటేఆందోళన ఉధృతంగా చేస్తామని స్థానికులు తెలిపారు.

## రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి..

*కొణిజర్ల నవంబర్ 12ప్రభాత వార్త:*

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి అని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ విజ్జుకృష్ణన్ అన్నారు. బుధవారం మండల పరిధిలో లాలాపురం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలు వ్యవసాయ రంగంలో సంక్షోభం పై చింత నిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన రైతు సదస్సులో విజ్జుకృష్ణన్ ప్రసంగించారు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోవటం వల్ల సాగుకు రైతులు దూరం అవుతున్న పరిస్థితి నెలకొంది అని అన్నారు. పంట పండిస్తున్న రైతుకు కొన్ని సందర్భాల్లో కేజీ ఉల్లిపాయలు, టమాటాలు, ఎల్లిపాయులు కు ఒక రూపాయి ధర వస్తే వినియోగదారులకు కంపెనీలు కేజీ 100 రూపాయలు కి విక్రయం చేస్తు లాభాలు పొందుతున్నాయని, నరేంద్ర మోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులకు తలొగ్గి పత్తి దిగుమతి సుంకం లేకుండా దిగుమతి చేసుకుంటు మన దేశ రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలకు రూ 8110 కూడా పొందకూడ అన్యాయం చేస్తుంది అన్నారు. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలు కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల




చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 26 దేశవ్యాప్త ప్రదర్శనలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరంతెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎనిమిది రకాల పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి నేడు కేవలం సన్న ధాన్యం కు మాత్రమే బోనస్ ఇస్తుంది అని అది కూడా రబీ సీజన్లో వరి నన్న ధాన్యం బోనస్ రైతులకు జమ చేయలేదు అన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 2025 విద్యుత్ సంస్కరణల బిల్లు విద్యుత్ సరఫరా వ్యవస్థ ను ప్రైవేటీకరణ వైపు అడుగులు వేసేందుకు సిద్ధమవుతుంది అని దీని ద్వారా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ద్వారా ఉచిత విద్యుత్ రద్దు అవుతుంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం



రైతాంగం కు విద్యుత్ సంస్కరణల అత్యంత ప్రమాదకరం అని అన్నారు సమస్యలు పరిష్కారం కోసం ఐక్య రైతు ఉద్యమమే మార్గం అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జంగా రెడ్డి, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్, రాయల వెంకటేశ్వరరావు, చింతల చెర్వు కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, రైతు మహిళ కో కన్వీనర్ బొంతు సమత, గుడ్దూరి ఉమా, రైతు సంఘం జిల్లా నాయకులు దొడ్డపనేని కృష్ణార్జున్ రావు, మల్లెంపాటి రామారావు, కొప్పుల కృష్ణయ్య, మేడా శరబంధి, సంక్రాంతి నర్స య్య, సంక్రాంతి పురుషోత్తం, సంక్రాంతి చంద్రశేఖర్, దొండ్డపాటి నాగేశ్వరరావు నల్లమోతు మోహన్ రావు, తుళ్లూరు రమేష్, ప్రతాపనేని వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, చెరకు మల్లి కుటుంబ రావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ కె పాషా తోపాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు




## నిత్య అన్న ప్రసాదానికి వితరణ



*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని మందలపల్లి గ్రామానికి చెందిన గారపాటి సూర్యనారాయణ, అనురాధ దంపతులు ఈనెల 21వ గారపాటి సూర్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా కోనసీమ జిల్లా , ఆత్రేయపురం మండలం, వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిత్య అన్నప్రసాద కార్యక్రమానికి రూ :1,00,116/ లు విరాళంగా ఆలయ ఈవో సూర్య చక్రధరావు కు అందజేశారు.

## కృషి వాస్ యాప్‌పై రైతులకు శిక్షణ, అవగాహన



*దమ్మపేట, నవంబర్ 12 ప్రభాతవార్త*

మండలంలోని రైతు సోదరులకు విజ్ఞప్తిమండలంలోని మల్లారం రైతు వేదిక నందు కృషి వాస్ సంస్థ ద్వారా బుధవారంరైతులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలోజిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబురావులు మాట్లాడుతూ ఈ యాప్ ద్వారామనం ప్రతి రైతు యొక్క పంట పొలాలని జోగింగ్ చేయడం వలన సమస్య ముందుగాగుర్తించి దానికి నివారణ చర్యలు చేపట్టడానికి వీలుగా ఉంటుందని అన్నారు. ముఖ్యంగా రైతన్నకు పెట్టుబడిన తగ్గించి అధునాతనక సాంకేతిక పరిజ్ఞానాన్నిరైతు ముంగిట్లో తీసుకురావడం జరుగుతుందని అన్నారు. ఈ కృషి వాస్ యాప్‌కింద జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా దమ్మపేట మండలాన్ని ఎంపిక చేయడంజరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పి రవికుమార్, కృషివికాస్ కోఆర్డినేటర్ విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, నరసింహారెడ్డి, రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, దమ్మపేట మండలంలోని అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాసవి దేవాలయలో కార్తీక అన్న సమారాధన 15న సామూహిక సత్యనారాయణ వ్రతాలు

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 12 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవాలయంలో నేడు అనగా గురువారం కార్తీక అన్న సమారాధన కార్యక్రమంనిర్వహించనున్నట్లు దేవస్థాన కమిటీ పేర్కొంది. కార్తీక మాస పర్వదినాన్నిపురస్కరించుకొని వాసవి అమ్మవారి సన్నిధిలో ఉదయం 12గంటల నుండి అన్నసమారాధనకార్యక్రమం జరుగుతుందని భక్తులు పాల్గొనాలని కోరారు. అదే విధంగా ఈనెల 15వతేదీ శనివారం రోజున అమ్మవారి ఆలయంలో సామూహిక శ్రీ రమా సత్యనారాయణ వ్రతాలు జరుగుతాయని తెలిపారు.

## ఉచిత థైరాయిడ్ టెస్ట్ క్యాంపు

*తుర్కపల్లి ,నవంబర్ 12 ప్రభాతవా*

త్తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో బుధవారం అగ్రిలాస్ ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచిత థైరాయిడ్ టెస్ట్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ దశరథ గౌడ్ మాట్లాడుతూ అగ్రి లాస్ ల్యాబ్ వారు విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, గ్రామస్తులకు ఉచితంగా 100 మందికి ఉచిత థైరాయిడ్ టెస్టులను నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించినట్టు తెలిపారు.

# గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి: టీపీటీఫ్

ఏన్కూరు, నవంబర్ 12, ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యలను ఎన్నో ఏళ్లుగా పరిష్కరించునందుకు దశల వారి పోరాటాలకు పిలుపునిచ్చామని టీపీటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టీ.వెం గళరావు..టీపీటీఫ్ జిల్లా కార్యదర్శి గరిక.శ్రీనివాస్ అన్నారు.జిల్లా పర్యటనలో భాగం గా..మండల పరిధిలోని మూల పోచారం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠ శాలను వారు సందర్శించారు.రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా..గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని పాఠశాలలో పోస్టర్లను వారు ఆవిష్క రించారు.ఈ సందర్భంగా వెంగళరావు,శ్రీనివాస్ ఉపాధ్యాయులని ఉద్దేశించి మాట్లా డుతూ..గిరిజన సంక్షేమ అధికారులు..గిరిజన సంక్షేమ విద్యారంగా



ఉపాధ్యాయ స మస్యలను ఎన్నో ఏళ్లుగా పరిష్కరించకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నందుకు టీపీటీఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు..మూడు దశల పోరాటాన్ని నిర్వహిస్తున్నామని అందుకు ఉపాధ్యాయులు అందరూ దశల వారి పోరాటాలను జయప్రదం చేయాల ని వారు కోరారు.పండిట్స్..పిఈటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి..వెంటనే ప్రమోషన్ లు ఇవ్వాలని..కన్వర్టెడ్ పాఠశాలకు పోస్టులు మంజూరు చేయాలని..సిఆర్ టీ ఉపాధ్యాయునులకు రెగ్యులర్ వేతనాలు ఇవ్వాలని..గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు కామన్ సీనియార్టీ ప్రకారంగా డబ్ల్యు హెచ్ ఓ..1ఏటిడిఓ..డిటిడిఓ..డిప్యూటీ డైరెక్టర్ (టిడబ్ల్యూ) గా ప్రమోషన్లకు అవకాశం కల్పించాలని అన్నారు.317 ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని..అర్ధాంతరంగా ఆగిపోయిన పీజీ హెడ్ మాస్టర్ ప్ర మోషన్లను వెంటనే ఇవ్వాలని..ప్రత్యేక టిఆర్ టీని నిర్వహించి..ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను నింపాలని..డైలీ వేసి వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని వారు కోరా రు.ఈ కార్యక్రమంలో నాయకులు భూక్యా భాస్కర్ రావు,పాయం శ్రీనివాసరావు,తా ళ్లూరి వెంకటప్పయ్య,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వినియోగంతో తీవ్ర అనారోగ్య సమస్యలు

## యాంటీ నార్కోటెక్స్ పై అవగాహన సదస్సు

కారేపల్లి నవంబర్12 ప్రభాతవార్త

డ్రగ్స్ అధికంగా వినియోగిస్తే తీవ్ర అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని వాటి జోలికి విద్యార్థులు వెళ్ళవద్దని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యములో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ద్వారా విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పిస్తున్న క్రమంలో బుధవారం కారేపల్లి జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్ వినియోగిస్తే జరిగే ఫలితాలను వివరించే కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ విజయకుమారి మాట్లాడుతూ సమాజంలో వచ్చే దుష్పరిణామాలు,ఆరోగ్య



సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు.చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల గురించి హితవు పలికారు.యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు.ఒక వ్యక్తి డ్రగ్స్ కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం అందివాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.మాదకద్రవ్యాల వాడకం నేరమని,చెడు వ్యసనానికి దారితీస్తుందని తద్వారా భవిష్యత్తు నాశనం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్,స్టూడెంట్ కౌన్సిలర్ సుధారాణి, కొండపల్లి శేషు ప్రసాద్,శ్రీనివాస్,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

# అయ్యప్ప దీక్ష స్వాములకు నిత్య అన్నదానం

కారేపల్లి నవంబర్ 12 ప్రభాతవా

అయ్యప్ప దీక్ష ఎంతో కఠినం, పవిత్రం అని కారేపల్లి ఎస్సై బైరు గోపి తెలిపారు.కారేపల్లి మండల కేంద్రంలో గురు స్వాములు గొడుగు శ్రీను,కేశగాని బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల జ్యోతి పీఠం వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు తో కలిసి బుధవారం నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష మాల ధారణ చేసిన భక్తుల కోరికలు నెరవేరాలని అన్నారు.కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ అయ్యప్ప స్వామిల దీక్షలు పవిత్రమైనవి,అవి భక్తి, క్రమశిక్షణ ఆధ్యాత్మిక సాధనతో కూడిన కఠినమైన వ్రతం. అని అన్నారు. ఈ 41 రోజుల దీక్ష సమయంలో, భక్తులు సాత్విక జీవితాన్ని గడుపుతారని ఇందులో శాఖాహారం, బ్రహ్మచర్యం, రోజువారీ ప్రార్థనలు స్వామి అయ్యప్పపై నిరంతర భక్తి ఉంటాయన్నారు.. ఇది శరీరం, మనస్సు ఆత్మ యొక్క శుద్ధికి చిహ్నంగా



పరిగణించబడుతుందన్నారు .ఆక్రమశిక్షణ నిష్ఠ: అయ్యప్ప దీక్ష కఠినమైననియమాలునిబంధనలతో కూడి ఉంటుందని భక్తులకు శారీరక మానసిక క్రమశిక్షణను పోతుందని పేర్కొన్నారు.ఆధ్యాత్మిక శుద్ధి: దీక్ష సమయంలో పాటించేనియమాలు (బ్రహ్మచ ర్యం, శాఖాహారం, నిరంతర భక్తి) భక్తుల శరీరం మనస్సును శుద్ధి చేస్తాయని తెలిపారు. కార్తీకమాసంలో ఈదీక్షను చేపట్టడం జన్మజన్మల పుణ్యఫలంగా భావిస్తారన్నారుదీక్ష సమయంలో హోదా,వయస్సు, పేద, ధనిక అనే తేడా లేకుండా అందరూఅయ్యప్ప మాల ధారణ చేసిన స్వాములకు నెల రోజులపాటు నిత్య అన్నదానం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని



తెలిపారు.మకరజ్యోతి స్వాముల మఠం గురుస్వామి గొడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే అయ్యప్ప మాల స్వాములకు సైతం ఉపయోగపడే విధంగా దాతల సహకారంతో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఠం గురుస్వాములు కేశగాని బాలకృష్ణ,జంగా వెంకటేశ్వర్లు, సతీష్, దానబోయిన సమ్మయ్య, భక్తులు తోగర శ్రీను,సంపత్,రాము,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహానికి విరాళం

తల్లాడ, నవంబర్ 12, ప్రభాతవార్త

కుర్నవల్లిలో గల శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహానికి ప్రవాస భారతీయుడు నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులు రూ. 6,11,116లు ఆలయ కమిటి నిర్వాహకులకు విరాళంగా అందజేశారు. దేవస్థానం అభివృద్ధిలో భాగంగా నరేందర్‌రెడ్డి సతీమణి స్వప్న విగ్రహానికి విరాళం అందజేయడం పట్ల గ్రామస్థులు అభినందనలు తెలిపారు.






## వైరా రింగురోడ్డు లో జరిగే ప్రమాదాలను నివారించాలి

వైరా టౌన్ నవంబర్ 12 (ప్రభాత వార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలో గల రింగ్ రోడ్డులో జరిగే ప్రమాదాలను సంబంధిత అధికారులు నివారించాలి. గతంలో వైరా ఆర్ టి సి బస్టాండ్ నుండి వేరే మార్గాలకు వెళ్లే బస్సులు ఎటువైపు నుండి వెళ్లే బస్సులు అటు వెళ్ళేది.ఇప్పుడు కొత్తగా అన్ని డిపోల బస్సులు రింగ్ రోడ్డు నుండి తిరగటం వలన అక్కడ బస్సులు ఖమ్మం వైపు వెళ్ళేది భద్రాచలం సత్తుపల్లి ఇంకా ఇతర వైపు వెళ్లవలసిన బస్సులు ఎటువెళ్తాయో తెలియక వాహనదారులు అయోమయానికి గురవుతున్నారు. మరియు ప్రయాణకులు కూడా అన్ని బస్సులు ఖమ్మం వైపే వెళుతున్నందున ప్రయాణికులు కూడా అయోమయానికి గురవుతున్నారు.కావున పాత పద్ధతిలోనే. బస్సులను కొనసాగించి అలాగే రింగ్ రోడ్డు నందు కూడా గుంటలు లేకుండా చేసి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేయాలని ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నాము. దీనిని ఎంత తొందరగా చేస్తే ప్రజలకు మేలు జరుగుతుంది దీనిని పరిగణనకు తీసుకొని తొందరగా అందుబాటులోకి తేవాలని ఈ రోడ్డు మార్గాన ప్రయాణించే ప్రజలు కోరుకుంటున్నారు.

## మహిళ హక్కుల రక్షణకు చిత్తశుద్ధి లేదుఅమలు కాని పాలకుల హామీలు



కారేపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త

మహిళల హక్కులు, రిజర్వేషన్ల పై వామపక్షాలు మినహా పాలక ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి లేదని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, మండల కార్యదర్శి కొండెబోయిన ఉమావతిలు విమర్శించారు. ఐద్వా జాతీయ మహాసభల జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కారేపల్లి మండలంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్బంగా మాణిక్యారంలో మాజీ సర్పంచ్ కరపటి సీతమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐద్వానాయకురాళ్లు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారం చేపట్టిన తర్వాత మహిళలపై అణచివేత ధ్రోరణి పెరిగిందన్నారు. దాడులకు పాల్పడిన దుండగులకు పాలకులే రక్షణ కల్పిస్తున్నారన్నారు. చట్ట సభలలో మహిళలకు రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మహిళల అశ్లీల చీత్రీకరణ నిరోధం, మహిళ భద్రతకు కఠినమైన చట్టాలు తేవాలన్నారు. సామాజిక వ్యవస్థలో మార్పు రావాలని దానికి మహిళలు చ్కెతన్యవంతులుగా పోరాడాలన్నారు. తెలంగాణలో ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగతా హామీలు అమలు జరపలేదన్నారు. వాటిని తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి జరుగుతున్నఐద్వా జాతీయ మహాసభలకు జాతీయ అధ్యక్ష కార్యదర్శులు శ్రీమతి టీచరు, మరియం దావలె, కోశాధికారి ఎస్ పుణ్యవతి, ఉపాధ్యక్షురాలు సుధాసుందరరామన్ వంటి జాతీయ నాయకులు హాజరవు తారన్నారు. మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాయం వరలక్షి ్మ, కరపటి శాంతమ్మ, చల్ల మల్లమ్మ, ఈసాల కళావతి, స్వరూప జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలో మోనశ్రీ ద్వితీయ స్థానం

.ఏన్కూరు,నవంబర్ 12, ప్రభాతవార్త

:టీఎస్ ఏటి..టీఎస్ జిహెచ్ ఎంఎ ఖమ్మం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏనుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోవ తేదీన జరిగిన మండల స్థాయి వ్యాస రచన పోటీలో భూక్య మోనశ్రీ ప్రథమ స్థానంలో నిలిచింది. మంగళవారం ఖమ్మం జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో మండల కేంద్రమైన ఏన్కూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువు కుంటున్న విద్యార్థిని భూక్యా మోనశ్రీ ద్వితీయ స్థానంలో నిలిచి గెలుపొందారు.ఈ సంద ర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భూక్య మోనశ్రీ విద్యార్థిన్ని మండల వి ద్యాశాఖ అధికారి వాసవీదేవి,ఉన్నత పాఠశాల ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు రాఘవరా వు,పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## రైతు సంఘం ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**పెనుబల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త:**

సీతారామ ప్రాజెక్టు కాలువ బాధిత రైతులు రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి చిట్టి మోదుల కృష్ణయ్య, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు హాజరై రైతులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవనపాలెం, పార్థసారథి పురం, గౌరారం పరిధిలోని పేద రైతుల భూముల్లో నుండి నిరుపయోగం లేని సీతారామ ప్రాజెక్టు కాలువ పనులు సర్వేజరపడం పేద రైతులకు అన్యాయం చేయడమే అవుతుందన్నారు. ప్రభుత్వ భూమిలో పార్థసారథి పురం సమీపాన గతంలోనే పెద్ద కాలం ఉన్నప్పటికీ దాని సీతారాం ప్రాజెక్టు కాలువకే వినియోగించకుండా పేద రైతుల భూముల గుండా నిరుపయోగమైన కాలువలను సర్వే చేసి కాలువ త్రవ్వడం వల్ల రైతులకు మేలు కన్నా నష్టమే ఎక్కువ జరిగే అవకాశం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో సీతారామ





ప్రాజెక్టు కాలు సర్వే పనులను సందర్శించిన నాయకులు రైతులతో బుధవారం ధర్నాకు దిగారు. రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు పరిష్కరించాలని తహాశీల్దార్ కార్యాలయానికి వినతిపత్రం అందజేశారు. గౌరారం, పార్థసారథి పురం కు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, చిమట విశ్వనాథం, తడకమల్ల చిరంజీవి, పాల్గొన్నారు.

## సంక్షేమ అధికారులు అందించే సేవలు మరువ లేనివి...

**- ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్**

**సత్తుపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త:**

జేవిఆర్ ఓసి నందు విధులు నిర్వహిస్తున్న సీనియర్ పి.ఓ కాలువ దేవదాస్ కొత్తగూడెం సింగరేణి సూపర్ బజార్ కు బదిలీ పై వెళుతున్న సందర్భంగా బుధవారం తీగల క్రాంతి కుమార్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.సింగరేణి సంస్థను లాభాల్లోకి తీసుక రావడానికి కార్మికులు పడుతున్న కష్టాన్ని గుర్తించి కార్మిక వర్గానికి సంస్థకు వారధిగా నిలుస్తు కార్మికులకు న్యాయబద్ధంగా రావలసిన సంక్షేమఫలాలను ఎప్పటికప్పుడు కార్మిక కుటుంబ సభ్యులకు చేరవేస్తూ సంక్షేమ అమలు కోసం వారు కీలక పాత్ర పోషిస్తారని వెల్ఫేర్ ఆఫీసర్ సేవలు కంపెనీలో చాల విలువైనవి ఎన్నటికీ కార్మిక వర్గం మరువలేనివని సత్తుపల్లి ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ తెలిపారు.



సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి లో సంక్షేమ అధికారి దేవదాస్ సుమారు ( 3 ) మూడు సంవత్సరాలు ఉద్యోగులతో కలిసిమెలిసి ఆయన కార్మిక వర్గానికి సేవలు అందిస్తూ కార్మికుల మనసులో సముచిత స్థానం దక్కించుకున్న అధికారుల్లో దేవదాస్ ఒకరని వారు తెలిపారు. సంస్థ పట్ల అపారమైన గౌరవం వృతి పట్ల ప్రేమ , కార్మికులకు సేవ చేయాలనే తపన అపారమైన అనుభవం కలిగిన అధికారి బదిలీ పై వెళ్ళడం బాధాకరమైన అంశం ఐనప్పటికీ రానున్న రోజుల్లో పదోన్నతి ద్వారా సత్తుపల్లి ఏరియా కు తిరిగివచ్చి ఏరియా కార్మిక వర్గానికి మరిన్ని మెరుగైన సేవలు అందించాలని క్రాంతి కుమార్ ఆకాంక్షి ంచారు.

## బిర్సా ముండా జయంతి కార్యక్రమాలు లోటుపాట్లు లేకుండా నిర్వహించండి

**-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**



**భద్రాచలం,ప్రభాతవార్త :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 19 మండలాలలో గుర్తించిన 131 ఆది సేవా కేంద్రాలలో ఈనెల13 మరియు 15వ తేదీలలో జరిగే జన్ సున్వాయి సెషన్ మరియు బిర్ష ముండా జయంతి ఏర్పాట్లు లోటుపాట్లు లేకుండా ఘనంగా నిర్వహించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. బుధవారం తన చాంబర్ నుండి టెలికాన్ఫ్రెన్స్ ద్వారా ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిర్షా ముండ జయంతి కార్యక్రమాలు 19 మండలాలలోని 131 ఆదిసేవ కేంద్రాలలో నియమించబడ్డ ఐటీడీఏ నోడల్ అధికారులు,స్పెషల్ ఆఫీసర్లు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, సంబంధిత అధికారులతో ఈ తేదీలలో జరిగే కార్యక్రమాలపై పలు సూచనలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ జన్ సున్వాయి శేషన్ మరియు బిర్ష ముండా జయంతి కార్యక్రమాలకు గిరిజన ప్రజాప్రతినిధులను, గిరిజన పెద్దలను మరియు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలనీ, కార్యక్రంలో భాగంగా ఇతర పథకాల సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు, మరియు గ్రామాలలో నిర్వహిస్తున్న సమీక్షలపై స్థానిక ప్రజల స్పందనలు ఎలా ఉన్నది తెలుసుకోవాలని అన్నారు.అలాగే ప్రతి ఆది సేవా కేంద్రాలలో 15న భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా ఇతర గిరిజన స్వాతంత్ర్య వీరులకు పుష్పగుచ్ఛాలు సమర్పించి వారిని స్మరించుకోవాలని, స్వయం సహాయక సంఘాలు, యువజన సంఘాలు, ఆది కర్మయోగి కార్యకర్తలు మరియు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి తద్వార పురోగతి సాధించే విధంగా అధికారులు కృషి చేయాలని అన్నారు. సంబంధిత ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా నియమించబడ్డ సంబంధిత అధికారులు సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేవిధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు.

## విలేఖరి కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్లూరు, నవంబర్ 12, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఓ దినపత్రికలో పనిచేస్తూ అనారోగ్యంతో గత రెండు నెలలు క్రితం వేము మోహన్ (40) మరణించడంతో అతని కుటుంబాన్ని ఆదుకునేందుకు విలేకరుల మిత్ర బృందం ఆధ్వర్యంలో అధికారులు ప్రజాప్రతినిధులు ప్రముఖులు వ్యాపారస్తులు వద్ద విరాళాలను సేకరించి రూ లక్ష రూపాయలను చెక్కును మోహన్ బాబు, భార్య రాజకుమారి బిడ్డ మధుర పేరుపై జాయింట్ ఖాతాతో ఎస్బిఐలో ఫిక్స్డ్ 10 సంవత్సరాలు పాటు చేసి నగదు చెక్కును వారి కుటుంబానికి విలేకరుల బృందం బుధవారం అందజేశారు. రాబోయే రోజుల్లో మోహన్ బాబు కుటుంబానికి అండగా అండగా ఉంటామని, సుమారుగా ఐదు సంవత్సరాలు పాటు మండలంలో విలేఖరిగా పనిచేస్తూ పలువురు మన్ననలు పొంది అతి తక్కువ కాలంలో మరణించడంతో తీరని



లోటు అని వారి మోహన్ బాబు గత స్మృతులను స్మరించుకుంటూ,ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మోనం పాటిస్తూ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో విలేకరుల బృందం అబ్దుల్ మున్నా, ధర్నాసి బాలరాజు, వేము రాంబాబు, ఉబ్బన బాబురావు, నరేష్, పుల్లయ్య,సురేష్, శంకర్, సాంబ , సిపిఐ మండల కార్యదర్శి దయాకర్ రావు పాల్గొన్నారు.




## వెల్ఫేర్ అధికారి దేవదాసుకు పదోన్నతి...

**సత్తుపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త :**



ఔసత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ లోవిధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ అధికారి కాలువ దేవదాసు కు సింగరేణి ఉన్నతాధికారులు పదోన్నతి కల్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జేవిఆర్ఓసి లో ఏఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం దేవదాసు కు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఏఐటీయూసీ సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ ఫిట్ కార్యదర్శి నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మన జేవిఆర్ఓసి సీనియర్ పిఒ మృదు భాష కోవిదుడు నిగర్వి మాటల మాంత్రికుడు అందరివాడు అయినా కాలువ దేవదాస్ ప్రమోషన్ పై కొత్తగూడెం సూపర్ బజార్ కు వెళ్ళుశుభ సందర్భంగా వారికి బ్రాంచ్ పిట్ కమిటీ ద్వారా ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి బ్రాంచ్ సహాయ సెక్రటరీ భరణి కాగిత వెంకటేశ్వర్లు ఉపేంద్ర చారి ,నరేందర్, బాలసుబ్రహ్మణ్యం, సంజీవరావు మహేష్ వినయ్ రాజేష్ డానియల్ రాజేంద్రప్రసాద్ శ్రీనివాస్ శ్రీకాంత్ రాజేశ్వరరావు కృష్ణారావు బద్రు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో రమేష్ స్కై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**పెనుబల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త :**



పెనుబల్లి మండలం రమేష్ స్కై స్కూల్ కి చెందిన విద్యార్థులు కరాటే లో ప్రతిభ ఆయుష్ కరాటే అకాడమీ ఆఫ్ ఇండియా వారు ఆదివారం దేవరకొండ నల్గొండ జిల్లా లో నిర్వహించిన కరాటే పోటీలలో కటా విభాగంలో ఎనిమిదో తరగతి చదువుతున్న పెరుమాళ్ళ సాత్విక్ అండర్ 14 జూనియర్స్ కటా విభాగంలో ప్రథమ స్థానం, జూనియర్ కటా విభాగంలో పెరుమాళ్ళ రిత్విక్ ద్వితీయ స్థానం సాధించారు. ఈ విజయం సాధినందుకు శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ మరకాల రేవంత్ ను, గెలుపొందిన విద్యార్థులను రమేష్ స్కై స్కూల్ కరెస్పాండెంట్ కురువేటి లలిత భవాని, ప్రిన్సిపాల్ కురువేటి రమేష్ బాబు, పీ.టి సుధీర్, స్కూల్ యాజమాన్యం పత్యేక అభినందనలు తెలిపారు.

## చేప పిల్లలు పంపిణీ చేసిన అధికారులు

**కల్లూరు, నవంబర్ 12, ప్రభాతవార్త:**



కల్లూరు మండలం పరిధిలోని చెన్నూరు, పెద్ద కోరుకొండి తదితర గ్రామాలలో 11 చెరువులలో బుధవారం చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ మత్స్య సహకార సంఘం సభ్యులు చేపలు పెంపకం ద్వారా కుటుంబాలు ఆర్థికంగా బలపడాలని ప్రభుత్వం వారికి అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని వాటి ద్వారా చేయూతను పొంది కుటుంబాలు అభివృద్ధి పొందాలని ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రాజారావు ఎన్ఎస్పి లక్షి ్మ లతోపాటు చేపల సొసైటీ సంఘ జిల్లా మాజీ అధ్యక్షులు బాలరాజు ,రామోజీ పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలనే రైతులకు అందించాలి..ఏడీఏ సతీష్,




**కూసుమంచి, నవంబర్ 12 (ప్రభాతవార్త) :**
యాసంగి సీజన్ ప్రారంభమైన తరుణంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచాలని కూసుమంచి డివిజన్ ఏడీఏ సతీష్, మండల వ్యవసాయాధికారిణి వాణి విత్తన డీలర్లకు సూచించారు. బుధవారం కూసుమంచి రైతువేదికలో డీలర్లతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఏడీఏ సతీష్ మాట్లాడుతూ ఎరువుల విక్రయాలను పీఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే చేయాలని సూచించారు. యాసంగి ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలకు సంబంధించి స్టాక్ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, డీలర్లు తప్పనిసరిగా లైసెన్స్ ను ప్రదర్శించాలని స్టాక్ బోర్డ్ ను ధరల పట్టికను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. ఓ ఫార్మ్ పీసీలు తప్పనిసరిగా లైసెన్స్ లో పొందుపరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు, డీలర్లు పాల్గొన్నారు.

## సిఎస్ఐ భూముల జోలికి వస్తే వదిలే ప్రసక్తే లేదు: మాదిరిపురం సీఎస్ఐ పాస్టేట్ కమిటీ సభ్యులు

### కబ్జా ప్రయత్నాన్ని అడ్డుకున్న సంఘస్తులు



**తిరుమలాయపాలెం, నవంబర్ 12(ప్రభాత వార్త)**
డోర్నకల్ బిషప్ అజరయ్య మినిస్ట్రీస్ పరిధిలోని సిఎస్ఐ భూములను కాపాడాలని కోరుతూ బిషప్ కే.పద్మారావు కాలనీ వాసులు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. తిరుమలాయపాలెం మండలంలోని మహమ్మదాపురం గ్రామపంచాయితి శివారు మాధిరిపురం సిఎస్ఐ సంఘానికి చెందిన భూములను మహబూబబాద్ జిల్లా మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామానికి చెందన దామోదర్ రెడ్డి అనే వ్యక్తి నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి గతంలో కబ్జా చేసే ప్రయత్నం చేయగా సంఘస్తులు అడ్డుకున్నారు. అనంతరం ఇటీవల మరోసారి సంఘానికి సంబంధించిన సెయింట్ బిషప్ అజరయ్య ఎయిడెడ్ స్కూల్, హాస్టల్, కాసా భవనంతో పాటుగా వాటి తాలూకు భూముల పై కన్నేసిన దామోదర్ రెడ్డి జేసిబి సాయంతో మరోసారి కబ్జా చేసి ఆక్రమించే ప్రయత్నం చేయగా సంఘస్థులు, పాస్రేట్ కమిటీ సభ్యులు అడ్డగించి తిరుగుబాటు చేయడంతో పరారయ్యాడు. ఈ సందర్భంగా సీఎస్ఐ పాస్టేట్ కార్యదర్శి దారా వెంకటరత్నం మాట్లాడుతూ సుమారుగా తొంభై సంవత్సరాలుగా సిఎస్ఐ పరిధిలో ఉన్న భూములు సర్వే నెంబర్ 141,142,143 లో 54 ప్లాట్లు ఉన్నట్లుగా దొంగ నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన దామోదర్ రెడ్డి కబ్జా చేసేందుకు ప్రయత్నించాడని ఆరోపించారు. ఎన్నో వేల మంది విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుకుని ప్రయోజకులయ్యారని, సీఎస్ఐ చర్చి, కాసా సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని, కొంత భూమిలో పలు పంటలు సాగు చేశారని, అలాంటి పవిత్రమైన భూములను కబ్జా చేయాలనుకోవడం దారుణమైన చర్య అని తెలిపారు. ఈ భూమిని ఎవరైనా కబ్జా చేయాలని చూస్తే ఎంతటి వారైనా సరే వదిలే లేదని హెచ్చరించారు. సంఘ సభ్యులు, పాస్టేట్ కమిటీ అండగా ఉండి భూములను కాపాడాకుంటామని తెలియజేశారు. విశ్వాసులతో కలిసి టెంట్ వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టేట్ కోశాధికారి పప్పుల మల్లేశం, కమిటీ సభ్యులు ఇర్రి కళ్యాణ్, సారిక, శ్రీను, సంజీవరావు, వీరయ్య, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపిక

**నేడిగూడెం, నవంబర్ 12, ప్రభాతవార్త :**
సదిశ రాష్ట్రస్థాయి గణిత టాలెంట్ టెస్ట్ కు మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు బొమ్మిడి మైతిలి, చిలకల పూజిత ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను, గణిత ఉపాధ్యాయుడు ప్రకాష్ రెడ్డిని అభినందించారు.

## మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి.

### సింధుకు రూ.1.75లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు




**కూసుమంచి, నవంబర్ 12 (ప్రభాతవార్త) :**
తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం కూసుమంచి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ధర్మతండాకు చెందిన జర్పుల సింధు అనారోగ్యంతో బాధపడుతుండగా గతంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక చొరవతో రూ. 1.75 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయం అందించినందుకు ఈ సందర్భంగా కుటుంబసభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మంగళితండాకు చెందిన బానోత్ మంగ్యా నాయక్, ధర్మతండాకు చెందిన ధరావత్ రామోజీ నాయక్, చేగొమ్మ గ్రామానికి చెందిన బొలికొండ శ్రీనివాస్ తల్లి, చిర్రా పెద్ద వెంకన్న మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. మంగళితండాలో విద్యుత్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రూ.10లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ప్రజల కష్టసుఖాల్లో తాను ఎప్పుడూ అండగా ఉంటానని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుంటుందని మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు.

## తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి: వీరభద్రస్వామి

**నేలకొండపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త:**



తపాలా శాఖ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పోస్టల్ శాఖ సూపరిండెంట్ వీ.వీరభద్రస్వామి వెల్లడించారు. బుధవారం చెరువుమాధారం, నేలకొండపల్లి తపాలాశాఖ కార్యాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెరువుమాధారంలో తపాలా శాఖకు కేటాయించిన స్థలంను పరిశీలించారు. స్థలంను మ్యూటేషన్ చేసే పనుల పక్రియను వేగవంతంగా చేపట్టాలని ఆయన ఆదేశించారు. పలు రికార్డులను తనిఖీ చేశారు. వినియోగదారులతో మాట్లాడారు. తపాలాశాఖ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో వీరభద్ర స్వామి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తపాలా శాఖకు సంబంధించిన స్థలాలను మ్యూటేషన్ చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అని చెప్పారు. జిల్లాలో సుజాతనగర్, దుమ్ముగూడెం, చెరువుమాదారం గ్రామాలలో తపాలా శాఖకు సంబంధించిన స్థలాలు ఉన్నట్లు ఆయన చెప్పారు. వీటిని ముందుగా తపాలా శాఖ పరిధిలోకి తీసుకున్న తరువాత శాఖ భవనాలు నిర్మించే ప్రక్రియను ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. తపాలా శాఖ అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కుప్పకూలిన ప్రభుత్వ ఉద్యోగి

**కూసుమంచి, నవంబర్ 12 (ప్రభాతవార్త) :**



కూసుమంచి పశువుల ఆసుపత్రిలో విధులు నిర్వర్తిస్తున్న మాడుగుల నరేందర్(48) గుండెపోటుతో మరణించారు. బుధవారం తాళ్లగడ్డ తండాలో ఓ రైతుకు చెందిన పశువు డెలివరీ కష్టతరంగా మారడంతో రైతు కూసుమంచి మండల పశువైద్యసిబ్బదికి ఫోన్ చేయగా వెంటనే స్పందించిన వైద్య సిబ్బంది తాళ్లగడ్డ తండా చేరుకున్నారు. గేదెకు వైద్యం అందిస్తున్న క్రమంలో నరేంద్ర ఒక్కసారిగా కుప్పకూలి కిందపడిపోవడంతో పక్కనే ఉన్న సిబ్బంది సీపీఆర్ చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. తోటి సిబ్బంది హుటాహుటిన ఆంబులెన్స్ రప్పించి కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆసుపత్రికి తరలించారు. పరీక్షి ంచిన వైద్యాధికారి మరణించినట్లు తెలపగా, భౌతికకాయాన్ని నేలకొండపల్లి సీహెచ్సీ కి పరీక్షనిమిత్తం తరలించారు. నరేందర్ స్వస్థలం పాల్వంచ కాగా, ఆయనకు భార్య, ఓ కుమార్తె, కుమారుడు ఉన్నారు. విధినిర్వహణలో తన భర్త ప్రాణాలు కోల్పోవడంతో భార్య రోదించిన తీరు స్థానికులను కంటతడి




## విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి



**నేలకొండపల్లి,నవంబర్ 12 ప్రభాతవార్త:**
విద్యార్థులు అందరు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు వెల్లడించారు. విద్యార్థులలో పోటీ తత్వం అలవరడం వలన వారిలో అంతర్లీనంగా ఉన్న సృజనాత్మక శక్తి వెలుగులోకి వస్తుందని ఆయన చెప్పారు. దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఆశయాలని నెరవేర్చాలని ఆయన కోరారు. బుధవారం నేలకొండపల్లి లోని వాసవి భవన్ నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకలు ఆసర్వీస్ సొసైటీ అధ్యక్షులు ఏటుకూరి వెంకట రామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల స్థాయి లోని వివిధ పాఠశాలల విద్యార్థులకు పాటలు, డాన్స్, డిబెట్ పోటీలు నిర్వహించారు. విజేతలైన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ కోశాధికారి దండా రవీంద్రబాబు, సభ్యులు గెల్లా జగన్ మోహనరావు, మచ్చ రఘుపతిరావు, మానుకొండ దుర్గారావు, దేవరశెట్టి లక్ష్మణరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, వల్లంచెట్ల భాస్కరరావు, యలమద్ది లెనిన్, తెల్లగొర్ల లింగస్వామి, చిన్నికృష్ణ, వెల్లంపల్లి శ్రీనివాసరావు, భవనాసి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలు జయప్రదం చేయండి

**నేలకొండపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త:**



సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి నందు మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమండల సిపిఐ నాయకులు కాశబోయిన అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీలకు ఎంజేపీ విద్యార్థులు



**కూసుమంచి, నవంబర్ 12 (ప్రభాతవార్త) :**
ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో ఈనెల 11న నిర్వహించిన అండర్17 ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలలో మహాత్మ జ్యోతిబాపూలే కూసుమంచి గురుకుల విద్యార్థులు జీ అశోక్ 10వ తరగతి 800 మీటర్ల పరుగుపందెంలో 2వ స్థానం, బీ జశ్వంత్ 9వ తరగతి 3కి.మీ పరుగు పందెంలో 2వ స్థానం సాధించి ఈనెల 14న హైదరాబాద్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. క్రీడాకారులను ఉమ్మడి జిల్లా బీసీ గురుకులాల ఆర్సీవో సీహెచ్ రాంబాబు, పాఠశాల ప్రిన్సిపాల్ పేరబోయిన మల్లయ్య, ఏటీపీ బీ. వెంకటేశ్వర్లు, డిప్యూటీ వార్డెన్ సీహెచ్ వెంకటనర్సయ్య, పీఈటీ బీ నర్సింహ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.

# సైనిక్ స్కూల్ ఏర్పాటు అర్హత పరిశీలించిన కలెక్టర్

## దేశవ్యాప్తంగా పిపిపి మోడ్‌లో 100 సైనిక్ స్కూల్స్ ఏర్పాటు

ఖమ్మం, నవంబర్ 12, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ఖమ్మం జిల్లాలో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు అర్హత పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సైనిక్ స్కూల్ అర్హత పరిశీలనలో భాగంగా వెలుగుమట్ల లోని శ్రీ చైతన్య విస్టా పాఠశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పిపిపి) మోడ్ లో 100 సైనిక్ స్కూల్ లు ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఖమ్మం నగరం వెలుగుమట్ల లోని శ్రీ చైతన్య విస్టా పాఠశాల సైనిక్ స్కూల్ క్రింద దరఖాస్తు చేసుకోగా, నేడు క్షేత్ర స్థాయిలో పాఠశాలను పరిశీలించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హత పరిశీలించి కమిటీ నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, కోరుకొండ సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ఎస్ఎస్ శాస్త్రి, జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైని, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### జిల్లా కార్యదర్శి వేముల సదానంద్

ఖమ్మం కల్చరల్ నవంబర్ 12 ప్రభాతవార్త:

ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా 13వ మహాసభలు ఖమ్మం నగరంలో జరగబోతున్నాయని ఈ మహాసభలను కళాకారులు జయప్రదం చేయాలని, ప్రజలు సహకరించాలని ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కార్యదర్శి వేముల. సదానంద్ పిలుపునిచ్చారు. ఈరోజు ఖమ్మం ప్రజానాట్యమండలి కార్యాలయం నందు ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీ మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ ృనారాయణ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో మొదటగా ప్రజాకవి మట్టికవి లోక కవి అందెశ్రీ చిత్రపటానికి సీనియర్ నాయకులు ృ కుమార్,మోటమర్రి జగన్మోహన్‌రావు , ప్రముఖ విద్యావేత్త బండారు రమేష్ లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా కమిటీ సమావేశంలో మౌనం పాటించి ఘనంగా నివాళి అర్పించారు. తదనంతరం జరిగిన సమావేశంలో అందెశ్రీ కి నివాళి గీతాలు ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా సదానంద్ మాట్లాడుతూ సాంస్కృతిక రంగంలో తనదైన ముద్రతో పనిచేస్తున్న ప్రజానాట్యమండలి ఆదరించాలని ప్రజా కళలను బ్రతికించాలని దీనికి సరైన రీతిలో ప్రజల మద్దతు పెరగాలని డిసెంబర్లో జరిగే జిల్లా మహాసభలకు పెద్దలంతా సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా నాయకులు నందిగామ కృష్ణ మారుతి కొండలరావు ఏ సనంద రావు కండే సత్యం షేక్ ఇమామ్ ఉపేందర్ కోటి డివి గాదె వెంకటేశ్వర్లు పాపాచారి వీరబాబు రజిని కృష్ణవేణి మల్లయ్య అబ్రహం తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 15న జరిగే ప్రత్యేక లోక్ అదాలత్

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

కొత్తగూడెం లీగల్, నవంబర్ 12 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు, ఈనెల 15 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో ఎన్ఐ యాక్ట్ కేసులు, రాజీ కాదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదాలు, మోటార్ వాహ నాల కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, టెలిఫోన్ కేసులు పరిష్కారంపై దృష్టి సారించి పెండింగ్ కేసుల పరిష్కారం లక్ష్యంగా ఈ అదాలత్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషిచేయాలని న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ అధికారులకు సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కక్షిదారులను కోరారు.

## వ్యవసాయం అధికారులతో సమీక్ష సమావేశం

మణుగూరు, ప్రభాత వార్త, నవంబర్ 12:



మణుగూరు ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గ స్థాయి వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే పాయం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎడిఏ తాతరావు, ఏఈ వో కొమరం లక్ష్మణ్‌రావు, ఏవోలు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 12

శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయమని, వికాసం కలిగిస్తూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తప్పవని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ హెచ్చరించారు. జూలూరుపాడు పోలీస్ స్టేషన్ను బుధవారం ఎస్పీ ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అసాంఘిక



కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచి, కఠినమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మీ ృ, ఎస్సై రవి, సిబ్బంది

# 18,19 తేదీలలో గిరిజన క్రీడలు



## ఐటిడిఏ 7జోనల్ స్థాయి గిరిజన క్రీడలకు ఏర్పాట్లు పూర్తి

### క్రీడా మైదానాన్ని పరిశీలించిన జిల్లా క్రీడా అధికారి బి.గోపాల్ రావు

పాల్వంచ, నవంబర్ 12 ప్రభాతవార్త:

ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాను సారంగా ఈ నెల 18,19 తేదీలలో ప్రభుత్వ ఆదర్శ క్రీడా పాఠశాల కిన్నెరసానిలో భద్రాచలం ఐటిడిఏ 7 జోన్ల స్థాయి లీగ్ పోటీలు, ఎంపికల గిరిజన క్రీడలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఈరోజు క్రీడా పాఠశాల ప్రాంగణంలో అన్ని క్రీడలకు సంబంధించిన వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, టెన్నికోయిట్, విలువిద్య మైదానం ,400 మీటర్ల పరుగు పందెం, బాల బాలికల కోసం వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, విలువిద్య, అథ్లెటిక్స్, చేస్ టెన్ని కోయిట్, క్యారమ్స్ ఆట స్థలాలు సిద్ధం చేశారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 3, 4, 5 తేదీలలో వరంగల్ జిల్లా ఏటూరునాగారం ఐటిడిఏ పరిధిలో జరగనున్న రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడలలో పాల్గొంటారు. ఈ కార్య క్రమంలో క్రీడల అధికారి బొల్లి గోపాల్ రావు, ఎ.ఎస్.ఓ లు కొమరం వెంకటనారాయణ, సోయం నాగేశ్వరరావు, బండ రాంబాబు, ప్రధానో పాధ్యాయులు యస్.చందు, పి డి ఎస్ బాలసు బ్రమణ్యం పి..రాంబాబు, ఐ.గోపాల రావు, బి. మోతీలాల్, వి. ముత్తయ్య, వీరబ్రద్రం, అంజి, కోటేలువాసు, ప్రసాద్ పాల్గొన్నారు.

## సభ్యుల సొమ్మును సక్రమంగా వినియోగించాలి

### డిఆర్‌డిఓ విద్యా చందన

కొత్తగూడెం, నవంబర్ 12 ప్రభాతవార్త:



సభ్యుల సొమ్మును సక్రమంగా వినియోగించాలి అని, సంఘం తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలని డిఆర్డివో విద్యా చందన అన్నారు. జిల్లాలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో సీనియర్ సిఆర్పి స్ట్రాటజీ కార్యక్రమం కింద జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామ సంఘాలు, మండల సమాఖ్యలు పనితీరును సమీక్షి ంచేందుకు మొత్తం 10 మంది సీనియర్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ గత 15 రోజులుగా విస్తృత పర్యటన చేపట్టారు. గత నెల 28వ తేదీ నుండి ఈ నెల 11వ తేదీ వరకు నిర్వహించిన పర్యటన అనంతరం బుధవారం ఐడి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ (డిఆర్డిఓ, డిఆర్డిఏ) ఎం. విద్యా చందన పాల్గొని సిఆర్పిలు నివేదికలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గ్రామ సంఘాలు, మండల సమాఖ్యలు తీసుకున్న బాధ్యతలను కట్టుబాట్లతో పాటిస్తూ, తీసుకున్న రుణాలను సమయానికి తిరిగి చెల్లించాలి. పుస్తక నిర్వహణను క్రమబద్ధంగా కొనసాగిస్తూ సభ్యుల సొమ్మును సక్రమంగా వినియోగించాలి. ఎక్కడా కూడా నిధుల దుర్వి నియోగం జరగకుండా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలి" అని సూచించారు. సంఘ సభ్యులు శిక్షణా కార్యక్రమాల ద్వారా అవగాహన పెంపొందించుకొని స్వయం సమృద్ధి దిశగా ముందుకు సాగాలని, సీని యర్ సిఆర్పి లు తగిన మార్గదర్శకతతో గ్రామ స్థాయిలో ఉన్న లోటు పాట్లను సరిదిద్దేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డి ఆర్ డి ఓ నీలేష్ , జిల్లా సమాఖ్య అధ్యక్షులు సుజాత , డిపిఎం సి.హెచ్. అనూరాధ , సీనియర్ సిఆర్పిలు, అన్ని మండలాల ఏపిఎం లు, విఓ అధ్యక్షులు, సీసీ లు, విఓఏ లు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనాలు..కళా విహీనం ..!

**పల్లె ప్రకృతి వనం చుట్టూ పిచ్చి మొక్కలు..**
**తెరుచుకోని ప్రకృతి వనం గేట్లు.**
**పల్లె ప్రకృతి వనం..అధ్వానం.**
**.వెళ్లేందుకు ఆసక్తి చూపని ప్రజలు.**
**సేద చేరేందుకు లేని వసతులు.**
**.పట్టించుకోని అధికారులు.**
**అంధకారములో పల్లె ప్రకృతి వనాలు.**

*ఏన్కూరు,నవంబర్ 12, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ లోని ప్రతి గ్రామములో హరిత వనములో భాగంగా..చెట్లు పెంచి పర్యావరణ రక్షి ంచి తద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి పచ్చదనాన్ని పెంచే క్రమంలో ప్రతి మండ లంలోని పంచాయతీ పరిధిలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేయడం జరిగింది. పల్లెల్లో ఆహ్లాదకరమైన వాతావరణము కల్పించేందుకు గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది.పచ్చని మొక్కలు చెట్లతో మినీ పార్కును తలపించేలా పల్లె ప్రకృతి వనము నిర్మాణం కోసం ప్రభుత్వం సంకల్పించింది.ప్రకృతి సహజంగా పండ్లు..పువ్వులు లభించే విధంగా అన్ని ఏర్పాటు చేసేందుకు పూనుకుంది.అదే క్ర మంలో ఏన్కూరు మండలంలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారు.ఈ పల్లె ప్ర కృతి వనంలో ఎత్తయిన చెట్లను..పూల మొక్కలను పెంచి ప్రజలను ఆకర్షించే విధం గా ప్రకృతిని కాపాడుకునేలా పచ్చదనాన్ని పరిరక్షి ంచి మండల వాసులకు సేద తీరేం దుకు పల్లెప్రకృతి వనం ఉపయోగపడుతుందని వారికి సదుపాయాలు అందించే ది శగా ఏర్పాటు చేశారు.చూపరులను ఆకట్టుకునే విధంగా పరిశుభ్రమైన వాతావరణ ములో మొక్కలను పెంచడం..పల్లె ప్రకృతి వనం యొక్క ముఖ్య ఉద్దేశం.మండలం లో పల్లె ప్రకృతి వనాల పరిస్థితి అధ్వానంగా మారాయి.పల్లె ప్రకృతి వనాలపై అధి కారులు పట్టింపు లేకపోవడం..కొన్ని నెలలు క్రితం సర్పంచుల పాలన ముగియడం తో పర్యవేక్షణ కొరవడింది.గ్రామాలలో చేపట్టిన పల్లె ప్రకృతి వనాలు కళావిహీనంగా దర్శనమిస్తున్నాయి.ప్రభుత్వాలు మారి..పాలకులు మారి..మండలంలోని పల్లె ప్రకృ తి వనాల చుట్టూ పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి.ప్రజలకు ఆహ్లాదకరంగా ప చ్చదనాన్ని..పరిరక్షి ంచే విధంగా చూడాల్సిన అధికారులు పట్టించుకోకుండా పల్లె ప్ర కృతి వనాలపై దృష్టి సారించడం లేదని మండల వాసులు వాపోతున్నారు.రెండు సంవత్సరాలు ఎన్ఆర్ఈజీఎస్ పరిధిలో ఉండటంతో మొక్కలు బాగున్నాయి.ప్రతి పల్లె



ప్రకృతి వనానికి దాదాపు రెండు లక్షల రూపాయల వరకు వెచ్చించారు.కొందరు గ్రామపంచాయతీ నిధులు సైతం ఖర్చుచేసి మొక్కలు కొనుగోలు చేసి తీసుకువచ్చి మొక్కలు నాటారు.ఇందులో వాకర్ కోసం ప్రత్యేకంగా..వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసిం ది.దీంతో పల్లె ప్రకృతి వనాలు..పట్టణాలలోని పార్కులకు దీటుగా ఏర్పాటు చేసిం ది.అనంతరం గ్రామపంచాయతీ ఆధీనంలోకి పల్లె ప్రకృతి వనాలు వెళ్లాయి.గ్రామ స్తులకు పంచుతున్న పల్లె ప్రకృతి వనాలను ప్రస్తుతం పట్టించుకునే వారు కరువ య్యారు.గ్రామాలలో ప్రజా ప్రతినిధుల పాలన ముగిసిపోవడంతో అటువైపు చూసే వారు కరువయ్యారుదీంతో పల్లె ప్రకృతి వనాలను పట్టించుకోకపోవడంతో అధ్వాన ముగా మారాయి.గ్రామాలలో జరిగే పండుగలు..సంబరాలకు వేదికగా ఉండాలని భావించి ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనాలు నిరక్ష్యం నీడలో కొట్టుమిట్టాడు తున్నా యి.మొక్కలను సంరక్షి ంచేవారు లేకపోవడం వల్ల ఆహ్లాదం అందకుండా పోతుంది. పలు గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలలో పశువులు చేరుతున్నాయి.పల్లె ప్రకృతి వ నాలు ఏర్పాటైన ఏడాది వరకు నిర్వహణ బాగానే ఉండేది.ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల తొలగింపుతో నిర్వహణ బాధ్యత కార్యదర్శులపై పడింది.దీంతో అదనపు బాధ్యత లు ఉండటంతో పల్లె ప్రకృతి వనాలు నిర్వహణపై నిరక్ష్యం నీడలు కమ్ముకున్నాయి. గ్రామపంచాయతీ పాలక వర్గాల పదవి కాలం పూర్తవడంతో మండలంలో ఉన్న పల్లె ప్రకృతి వనాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో క్షేత్రస్థాయిలో అమలు జరగడం లేదు.మారుమూల గ్రామీణ ప్రజల సేద తీరేందుకు



ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనా లు..మందు బాబులకు అడ్డాలుగా మారాయి.మండల కేంద్రంతో పాటు ఆయా గ్రా మాలలో పల్లె ప్రకృతి వనాలు నిర్వహణ సరిగా లేక పిచ్చి మొక్కలతో నిండిపోయా యి.అందులో విషపురుగులు ఉంటాయని..అందులోకి వెళ్ళేందుకు ప్రజలు జంకు తున్నారు.ప్రకృతి వనంలో చెత్తాచెదారం..ప్లాస్టిక్ బాటిళ్లు..బీరు సీసాలు దర్శనమి స్తున్నాయి.గ్రామపంచాయతీ పరిధిలో పల్లె ప్రకృతి వనమా..లేక పిచ్చి మొక్కల స్థ లమా అన్నట్లు దర్శనమిస్తున్నాయి.కొన్ని గ్రామపంచాయతీలలో ఉన్న పల్లె ప్రకృతి వనానికి పల్లె ప్రకృతి వనం బోర్డు..శిలాఫలకము కూడా లేక పోవడం వల్ల..పల్లె ప్రకృ తి వనం చుట్టూ పిచ్చి మొక్కలు..గేట్లు తెరుచుకోకుండా మూసి ఉండడం..ప్రజలకు సేద తీరేందుకు అందుబాటులో లేకపోవడం తో పల్లె ప్రకృతి వనము ఉపయోగించు కోలేని పరిస్థితి అని..గత ప్రభుత్వం ప్రకృతి వనాలను పెంచి పచ్చదనాన్ని పెంపొం దించి ప్రజలకు అందుబాటులో..సాయంత్రం వేళలో..ఆహ్లాదకర మైన వాతావరణా న్ని అందించే దిశగా..ఏర్పాట్లు చేసినప్పటికీ పాలకులు మారిన తర్వాత పూర్తిగా ప ల్లె ప్రకృతి వనాలకు పోషణ కరువైందని ప్రజలు అంటున్నారు.కొన్ని గ్రామపంచాయి తీలలో గేట్లు తీసి ఉన్నా గాని మందు బాబులకు అడ్డాగా.. అసాంఘిక కార్యకాలపా లకు అడ్డాగా మారిందని.ఇంత జరుగుతున్న అధికారులు ఉదాశీనంగా వ్యవహారిం చడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రతి ప్రకృతి వనం పై అధికారులు కనీసం దృష్టి సారించడం లేదని..వాళ్లు కుర్చీలకే పరిమితం అవుతున్నారని మండల ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పల్లెప్రకృతి వనములో వెళ్లేందుకు కనీస సదుపాయాలు అందు బాటులో లేవని..సేద తీరేందుకు షెడ్డు కానీ బెంచీలు సదుపాయం కూడా లే దని..విద్యుత్ లైట్స్ కూడా లేవని..ఏదైనా గత ప్రభుత్వం పర్యావరణాన్ని పరిరక్షి ంచి పచ్చద నాన్ని పెంపొందించే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ పల్లె ప్రకృతి వనాలు నేడు మూత పడుతున్నాయని అంటున్నారు.ప్రభుత్వ అధికారులు..పంచాయతీ అధికా రులు పల్లె ప్రకృతి వనాలను అభివృద్ధి చేసి..పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ కాలు ష్యాన్ని కాపాడి మండల వాసులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.సర్పంచుల పదవి కా లం ముగిసిపోవడంతో గ్రామాల అభివృద్ధికి ప్రస్తుతం ప్రత్యేక అధికారులను ప్రభుత్వ నియమించింది.ఇప్పటికైనా వారి స్పందించి పల్లె ప్రకృతి వనాలను

# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

**....హెచ్ ఓ రావుల విద్యాసాగర్**

*చండూరు రూరల్,12 నవంబర్, ప్రభాతవార్త*

:. చండూరు మండలం లో గల పుల్లెంల గ్రామంలో ఉద్యాన శాఖ , పిఎసిఎస్ చండూరు ఆధ్వర్యంలో బుధవారం రైతులకుఆయిల్ ఫామ్ పంట పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఉద్యాన అధికారి రావుల విద్యాసాగర్ పాల్గొని మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు ఉంటాయని ఒక్కసారి నాటితే పంట దిగుబడి 4 వ సంవత్సరం నుండి మొదలై 35 సంవత్సరాల పాటు ప్రతి నెల ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ పామ్ అని అన్నారు. అదేవిదంగా భారత దేశం లో పెరుగుతున్న జనాభా తగ్గట్టుగా ప్రతి ఒక్కరికి ఆహారంలో నిత్య అవసరం అయిన. నూనె పంట ఇది అని అన్నారు , ఇప్పటికే మన దేశానికి సరిపడా నూనె పంటల సాగు లేక మనం ప్రతి సంవత్సరం వేల కోట్లు ఖర్చు అవుతుందని మన దేశ అవసరాలకు సరిపడా నూనె లేని కారణంగా మన దేశవ్యాప్తంగా సాగుకు అవకాశం ఉన్న చోట రైతులను ప్రోత్సహించి ఆయిల్ పామ్ పంటకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహకం అందిస్తుందని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలం కొండాపురం గ్రామం లో ఇప్పటికే దిగుబడులు కూడా ప్రారంభం అయ్యాయని ఇక్కడి ప్రాంత



నేలలు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా ఉన్నందున, నీటి సౌలభ్యత ఉన్న రైతులు ఆయిల్ పామ్ పంట వేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ పంట సాగుకు ప్రభుత్వం పెద్దఎత్తున సబ్సిడీలు ఇస్తుందనీ 200 రూపాయలు విలువ గల మొక్కలను కేవలం 20/ లకే ఒక్కో ఆయిల్ పామ్ మొక్కను ఇస్తున్నట్టు తెలిపారు. డ్రిప్ పరికరాలు కూడా ఎస్సీ, ఎస్టీ రైతులకు 100!!, , బిసి రైతులకు 90!!, , ఓసి రైతులకు 80!! రాయితీ కల్పిస్తుంద న్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగిం చుకొని ఆయిల్ పంప్ సాగు చేసుకోవాలని సూచించారు.రైతులు పంట వేసిన తర్వాత ఈ ఆయిల్ పామ్ మొక్కలు పెంచినందుకు ఒక్కో ఎకరాకు 4,200 రూపాయలను 4 సంవత్సరాల పాటు ఇస్తుందని, రానున్న రోజుల్లో మన దేశ అవసరాలు తీరాలంటే రైతులు ఆలోచనలు చేసి ఈ పంట సాగుకు రైతులు ముందుకు రావాలని కోరారు. ఇప్పటి కే చండూర్ మండలం లో 85 మంది రైతులు 280 ఎకరాల ఆయిల్ పామ్ పంట సాగు



చేస్తున్నారని తెలిపారు. మునుగోడు నియోజకవర్గం లో 1600 ఎకరాలు సాగు అయిందని, పాల చౌడు నేలలు తప్ప నీరు ఉన్న ప్రతీ రైతు ఆయిల్ పామ్ సాగు చేయవచ్చునని తెలిపారు, ఒక ఎకరం వరి సాగు అయ్యే నీటితో సుమారు 3 ఎకరాలకు వరకు ఆయిల్ పామ్ సాగు చేసుకోవచ్చు కాబట్టి ఆసక్తి ఉన్న రైతులు ముందు వచ్చి ఆయిల్ పామ్ పంటను వేయాలని తెలిపారు, మార్కెట్ సమస్య ఉండదని ప్రభుత్వ ఆధ్వర్యంలో బై బ్యాక్ అగ్రిమెంట్ ఉంటుందని కాబట్టి ఆయిల్ పామ్ ద్వారా ఇప్పటికే వేసిన రైతులు చెప్పిన ప్రకారం ఎకరానికి సుమారు 1 లక్ష రూపాయల నుండి 1 లక్షా 50 వేల వరకు నికర ఆదాయం వస్తుంది అని తెలిపారు, ఈ కార్యక్రమం లో చండూర్ మండల ఏఓ చంద్రిక , పుల్లెంల క్లస్టర్ ఏఈవో అనూష , పిఎసిఎస్ చండూర్ సీఈవో అమరేందర్ ,చండూర్ పతంజలి ఆయిల్ పామ్ ఫీల్డ్ అసిస్టెంట్ మోహన్, హెచ్ ఇ ఓ శ్రీను , మనోహర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఇరిగి బుచ్చయ్య, నర్సింహా, నజీర్, అంజిరెడ్డి , రైతులు పాల్గొన్నారు.

# అగ్రిమెంట్ లేకుండా రైతులు విత్తనం మొక్కజొన్న వేసుకోవద్దు

*కామేపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త:*

అగ్రిమెంటు లేకుండా విత్తనం మొక్కజొన్న ను రైతులు వేసుకోవద్దని కామేపల్లి ఏవో బి.తారా దేవి బుధవారం కోరారు.ఈ మేర కు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కొత్త లిం గాల గ్రామం తో పాటు మండలం లోని అన్ని క్లస్టర్లలల్లో రైతులకు విస్తృతంగా ఆడ,మగ మొక్కజొన్న సాగు పై అవగాహ న కల్పించారు.ఈ సందర్భంగా ఆమె రైతు లకు పలు సూచనలు చేశారు.విత్తనం మొక్కజొన్న ఏజెంట్ లు గ్రామాలలో తిరిగి విత్తనం మొక్కజొన్న వేపించటానికి ముం దుగా కొంత పెట్టుబడికి అని రైతులకు 20000 నుండి 30000 వరకు ఇచ్చి వారి రైతులుగా నమోదు చేసుకుంటున్నారని తెలిపారు.గత సంవత్సరము కొందరు ఏజెంట్ లు రైతులకు డబ్బులు ఇవ్వకుం డా కంపెనీ నుండి వారికీ రావలిసిన డ బ్బులు తీసుకొని మండలంలో రైతులను చాలా ఇబ్బంది పెట్టారని తెలిపారు.మళ్ళీ ఈ సంవత్సరము మళ్ళీ విత్తనాల ఏజెం ట్ లు గ్రామాలలో తిరుగుతున్నారని మా దృష్టికి వచ్చిందని తెలిపారు.ఈ సంవ త్సరము వర్షాలు ఎక్కువ పడటం వలన పెసర,ప్రత్తి ఆశించినంత దిగుబడులు రాకపోవటం వలన విత్తనం మొక్కజొన్న వేసుకొని ఎక్కువ దిగుబడి సాధించాలి అని కొందరు రైతులు ఆలోచిస్తున్నారని అదే ఆసరాగా భావించి అమాయక రైతు లకు ఎక్కువ దిగుబడి వస్తాయి అని మా కంపెనీ మొక్కజొన్న విత్తనాలు వేసుకుం టే పురుగు మందులు మేమే ఇస్తాము, పెట్టుబడి మేమే ఇస్తాము అని రైతులకు ఆశ చూపి విత్తన మొక్కజొన్న వేపిస్తారని అన్నారు.మాములు మొక్కజొన్నతో పోలిస్తే విత్తనం మొక్కజొన్నకు పెట్టుబడి ఎక్కువ, రైతులకు ఇచ్చే పురుగు మందులు మన దగ్గర కాకుండా ఎక్కడ నుండో తీసుకొని వస్తారని చిన్న చిన్న కంపెనీస్, బయో పురుగు మందులు ఇచ్చి అవి 2000 అయితే 5000 అని చెపుతా రని బిల్స్ కూడా కొంత మంది రైతులకు ఇవ్వరనిపేర్కొన్నారు.ఇలా రైతు లను విత్తనాలు ఇచ్చిన దగ్గర నుండి చివరి వరకు అన్ని ఎక్కువ ధరలు రాసి మొత్తం మొక్కజొన్న కోసిన తరువాత 5 నుండి 10 క్వింటాల్ వస్తే రైతుకు ఏమి మిగులుతుంది,గత సంవత్స్నర కంటే ఈ యాసంగి కి ఇంకా ఎక్కువ విత్తన మొక్కజొన్న వేయించేందుకు లోకల్ ఏజెంట్స్ కాకుండ బయట ఆంధ్ర వాళ్ళు కూడా వచ్చి గ్రామాలలో తిరుగుతున్నారని వాళ్ళు ఎవరో ఏం టో తెలియకుండా మొక్కజొన్న వెయ్యటానికి రెడీగా ఉన్నారని తెలిపారు.